అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 10 మే 2022



అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క లో గల అర్బన్ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమానికి సంబంధించిన పలు వివరాలను సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.

ఉదయ సముద్రం నీటి ప్రవాహం పరిశీలన



నవ తెలంగాణ -నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతంగా కొనసాగు తున్న క్రమంలో మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఎంపీపీ సూ ది రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశించని ఇంటర్ ఫలితం



ర్యాంకులో వెనుకబడ్డ ఉమ్మడి నల్లగొండజిల్లా

- ప్రథమ .. ద్వితీయంలో అమ్మాయిలదే హవా
- పుస్తకాలు లేక.. పర్యవేక్షణ చేయక
- గతంతో పోలిస్తే పడిపోయిన ఉత్తీర్ణత
- జూనియర్లో 13, సీనియర్లో 12వ స్థానం
- యాదాద్రిభువనగిరి జిల్లాకు ఫస్ట్ ఇయర్‌లో 19వ స్థానం,ద్వితీయ 22వ స్థానంలో
- సూర్యాపేట జిల్లాకు 26వ,31 స్థానం

మంగళవారం వెలువడిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వెనుకబడిందని చెప్పొచ్చు. నల్లగొండ జిల్లా మొదటి సంవత్సరంలో 13వ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 12వ స్థానం సాధించింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఫస్ట్‌ఇయర్‌లో 19స్థానం, సెంకండ్ ఇయర్‌లో 22 స్థానం, సూర్యాపేట జిల్లా ఫస్ట్ ఇయర్‌లో 26, సెకండ్ ఇయర్‌లో 31స్థానం సాధించాయి. ఫలితాల్లో అబ్బాయిలకంటే అమ్మాయిలే హవా సాగించారు.

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నల్లగొండ జిల్లా స్థానం గత ఏడాది కంటే పడిపోయింది. తాజా ఫలితాలలో అమ్మాయిలదే హవా. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి నల్లగొండ జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలోనూ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 12వ స్థానంలోనూ నిలిచింది. గత మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు నల్లగొండ జిల్లాలో ఉన్న 128 ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, రెసిడెన్షియల్, కస్తూరిబా, ప్రైవేట్ కళాశాలల నుండి మొదటి సంవత్సరంలో మొత్తం జనరల్ కేటగిరీలో 12408 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6789 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 54 శాతం నమోదు చేసింది. వీరిలో బాలురు 5929 మందికి గాను 2847 మంది 48 శాతం ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 6479 మందికి గాను 3942 మంది 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో ఉత్తీర్ణత శాతం బాలురలో 39 శాతం కాగా బాలికలది 64 శాతంగా ఉంది.

సీనియర్ ఇంటర్మీడియట్ లో...

నల్లగొండ జిల్లా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచింది. జనరల్ కేటగిరీలో మొత్తం 12324 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7889 మంది 64 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సులో మొత్తం 2412 మంది పరీక్షలు రాయిగా 1611 మంది 66 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. జనరల్ కేటగిరీలో బాలురు 5907 మందికి గాను 33 61 మంది 56 శాతం, బాలికలు 1038 మందికి గాను 830 మంది 79 శాతం ఉత్తీర్ణత సాధించారు.

వెనకబాటుకు ఎన్నో కారణాలు...

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఈసారి జిల్లా వెనుకంజలో ఉంది. గతంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత శాతం తగ్గింది. జూనియర్ ఇంటర్ ఫలితాలలో గత ఏడాది 61 శాతంతో రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలవగా ఈసారి 13వ స్థానంలో నిలిచింది. సీనియర్ ఇంటర్ ఫలితాలలో గత ఏడాది రాష్ట్రంలో ఆరవ స్థానంలో ఉండగా ఈసారి 68 శాతం ఉత్తీర్ణత సాధించి ఈసారి 12వ స్థానానికి పడిపోయింది. ప్రభుత్వ కళాశాలలకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాలు సరైన సమయంలో సక్రమంగా అందలేదు. గతంలో చదువుకున్న వారి నుండి సేకరించాల్సిన దుస్థితి విద్యార్థులకు ఏర్పడింది. పరీక్షలకు రెండు నెలల ముందుగా ప్రత్యేక తరగతులను నిర్వహించి రోజువారిగా పరీక్షలను పెట్టాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించిన జిల్లాలో సరైన పద్ధతిలో అమలు కాలేదు. ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించిన దాఖలాలు ఎక్కడా లేవని పలువురు ఆధ్యాపకులు పేర్కొంటున్నారు. నామమాత్రంగా నాణ్యత లేకుండా విద్యార్థులకు పాఠాలను చెప్పి పరీక్షలకు సిద్ధం కమ్మని చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులతో నిత్యం సమావేశాలు నిర్వహించి దిశ నిర్దేశాలను చేసే జిల్లా కలెక్టర్ విద్యార్థులను పట్టించుకోకపోవడం బాధాకరమంటున్నారు. జిల్లాలోని విద్యారంగంపై సరైన దృష్టి సారించకపోవడం, విద్యాశాఖకు సంబంధించిన జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించకపోవడం తో విద్యాశాఖ కు సంబంధించిన అధికారులు ఇష్టారీతిగా వ్యవహరించారు. దీంతో ఫలితాలు పడిపోయాయని, రాష్ట్రంలో స్థానం 12 కు చేరిందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. కలెక్టర్ విద్యా రంగంపై దృష్టి పెట్టి సంబంధిత అధికారులను సరైన గాడిలో పెడితే ఈసారి జిల్లాకు గత ఏడాది కంటే రాష్ట్రస్థాయిలో మంచి స్థానం దక్కేదని అంటున్నారు. ఇప్పటికైనా విద్యా రంగంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తే వచ్చే ఏడాదైనా మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలువువచ్చని భావిస్తున్నారు.

బాగానే ఉంది: దస్రు నాయక్ - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి



వెనుకబాటుకు కారణం చెప్పలేం. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థానం ఒక్కోసారి పెరుగుతుంది, ఇంకోసారి తగ్గుతుంది. 33 జిల్లాల విద్యార్థులు పోటీపడతారు. అందుకే వెనక ముందు అయితది. 33 జిల్లాలలో 12వ స్థానం అంటే మంచిదే కదా.

యాదాద్రిభువనగిరి జిల్లాకు ఫస్ట్ ఇయర్‌లో 19వ స్థానం, ద్వితీయ ఫలితాలలో 22వ స్థానంలో

భువనగిరిరూరల్ : ఇంటర్మీడియట్ ఫలితాలువిద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు వెలువడించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రమణి మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయిలో వెలువడిన ఇంటర్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి సంవత్సరము ఫలితాలలో 19 స్థానం లభించగా, ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 22వ స్థానం లభించినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ మొత్తం 3001 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 1322 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 44 శాతం నమోదయింది. బాలికలు 3206 మంది విద్యార్థులకు గాను 1903 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 59 శాతం గా నమోదయింది. బాలికలు, బాలురు లు కలిపి మొత్తంగా పరిశీలిస్తే 6207 మంది విద్యార్థులకు గాను 3225 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 52 శాతంగా నమోదైంది.ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాలలో జనరల్, ఒకేషనల్ బాలురు మొత్తం 3023 మంది విద్యార్థులకు 1659 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 55 శాతంగా నమోదయింది. బాలికల కు గాను 3417 మంది విద్యార్థులకు 2372 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 69 శాతం గా నమోదయింది. బాలికలు, బాలురు మొత్తం కలిపి పరిశీలిస్తే 6440 మంది విద్యార్థులకు 4031 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఉత్తీర్ణత శాతం 63 శాతంగా నమోదయింది. కాగా రాష్ట్రస్థాయిలో వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో యాదాద్రి జిల్లాకు 19వ స్థానంలో నిలిచింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 22వ స్థానంలో నిలిచిందని తెలిపారు.

సూర్యాపేట జిల్లాకు 26వ,31 స్థానం

స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన నారాయణ, రెండవ ర్యాంక్ సాధించిన భవిత కళాశాల

ప్రభుత్వ జూనియర్ కళాశాలో మెరిసిన పేదింటి విద్యా కుసుమాలు

సూర్యాపేట: ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం జనరల్,ఒకేషనల్ కోర్సుల ఫలితాలలో బాలికలే పైచేయి సాధించారు.ప్రధానంగా మంగళవారం వెలువడిన ఫలితాలలో సూర్యాపేట జిల్లా ఫస్టియర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 51 శాతం ఉత్తీర్ణత సాధించి 26వ స్థానంలో నిలిచింది.సెకండియర్ ఫలితాలలో 59శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో 31 స్థానంలో నిలిచింది.గతంతో పోలిస్తే ఈసారి జిల్లా మెరుగైన ఫలితాలను సాధించినది. ప్రధానంగా గత సంవత్సరంలో ప్రథమ, సెకండియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 32 వ స్థానాన్ని పొందగా ఈసారి ప్రథమ సంవత్సరం లో 26వ స్థానం, సెకండియర్‌లో గతేడాది 32 స్థానాన్ని పొందగా ఈసారి మాత్రం రాష్ట్రంలో 31 వ స్థానాన్ని జిల్లా సాధించింది.ఈ క్రమంలో జిల్లాలో ప్రథమ సంవత్సరం పరీక్షలలో మొత్తం6518 మంది విద్యార్థులు హాజరు కాగా 3333 మంది ఉత్తీర్ణత సాధించారు.బాలురు 44శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఫస్టియర్ బాలికల విభాగంలో 3609 మంది హాజరు కాగా 2028 మంది పాసయ్యారు.కాగా 56 శాతం ఉత్తీర్ణత సాధించారు.సెకండియర్ ఫలితాలలో విద్యార్థులు 6345 మంది పరీక్షకు హాజరు కాగా 3764 మంది ఉత్తీర్ణత సాధించారు.59శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.అదేవిధంగా సెకండియర్ 3406 మంది విద్యార్థినులు హాజరయ్యారు. ఇందులో 2298 మంది పాస్ అయ్యారు.67 శాతం ఉత్తీర్ణత సాధించారు.వొకేషనల్ ఫస్టియర్ బాలుర విభాగంలో 1079 మంది విద్యార్థులలో 312 మంది పాస్ అయ్యారు.28 శాతం ఉత్తీర్ణత సాధించారు.బాలికల విభాగంలో మొత్తం 636 మంది హాజరు కాగా ఇందులో 431 మంది ఉత్తీర్ణత సాధించారు.అదేవిధంగా 67 శాతం ఉత్తీర్ణత సాధించారు.రెండవ సంవత్సరం లో బాలుర విభాగంలో మొత్తం 849 మంది హాజరు కాగా 370 మంది పాస్ అయ్యారు.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల విభాగంలో మొత్తం 470 మంది హాజరు కాగా ఇందులో 347 మంది పాస్ అయ్యారు.73 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ క్రమంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో సూర్యాపేట నారాయణ జూనియర్ కాలేజి ఎంపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థిని అనుగు అభినవి 470/ 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ సాధించింది.అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో భవిత కళాశాలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బయ్య శివాని 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో రెండవ ర్యాంక్ సాధించారు.ఇదిగాక ఇంటర్ ఫలితాల్లో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేదింటి విద్యా కుసుమాలు మెరుగైన ఫలితాలతో మెరిసినాయి. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపిసి ఇంగ్లీష్ మీడియంలో కొమ్ము ప్రశాంతి 979/1000, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో కర్నాటి స్వాతి 923/1000, సీఈసీ లో లక్ష్మీ వినీల 878/1000 ఒకేషనల్ ఎల్ ఎం డి టి లో బొడ్డు నిఖిల్ 957/1000 మార్కులతో ప్రథమ సంవత్సరం ఫలితాలలో సీఈసీ ఇంగ్లీష్ మీడియంలో కే వినయ్ 462/500, హెచ్ఈసీలో సీహెచ్ తేజస్వి 460/500,వొకేషనల్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్‌లో ఎస్.శంకరాచారి 485/500 మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించినటువంటి స్టడీ అవర్సను వినియోగించుకొని 15 మంది విద్యార్థులు 950 మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను డీఐఈఓ జానపాటి కృష్ణయ్య అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రగతి ప్రభంజనం



నవతెలంగాణ -నల్లగొండ

ఇంటర్ ఫలితాల్లో ప్రగతి జూనియర్ కళాశాల అత్యంత మార్కులతో ప్రభంజనం చాటుకుంది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని "ప్రగతి జూనియర్ -శాల" విద్యార్థులు ఎం.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను వి సిరి 990, యూ. గౌతమి 989, టి. ప్రణతి 39, బి. చరిత 988, కె శ్రీవల్లి 988, వి. ప్రగతి - 988, వి. సౌజన్య 988, మార్కులు సాధించారు. బై.పి.సి. లో బి. శ్రీలేఖ 990, కె. జ్యోతిర్మై 990, డి. దూపంత్ కుమార్ 990, సిహెచ్. వేద 989, బి. హేమలత 938. కె నాగలక్ష్మి 988 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను ఆర్. మౌనిక 467 , పి. పూజశ్రీ 466 , సి. సంగీత 465. ఎ. విష్ణవి 465, బి రమ్యశ్రీ 465, కె. శ్రీజ - 465, కె హర్షిత 465, టి. సిరిశ్రీ 465, వై మీనాక్షి 465, బి వెన్నెల 465, ఎమ్ పూజ 465ల వరుసగా 460కి పైగా మార్కులు సాధించారు. బై.పి.సి. విభాగంలో 440 మార్కులకు గాను ఆర్ చందనదుర్గ 434, కె విష్ణుకుమార్ ఎన్. అనురాధ 432, డి. శ్రీ సుష్మిత 431, ఎమ్ ఆశ్రీత - 430, సిహెచ్. శ్రీవైష్ణవి 430 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులందరికీ కళాశాల చైర్మన్ చందాకృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ నరేందర్ బాబు, ఎన్ శశిధర్రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో గౌతమి సంచలన ఫలితాలు



నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణ ఇంటర్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఫలితాలలో నల్లగొండ "గౌతమి విద్యాసంస్థలకు" చెందిన విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాదించి ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రస్థాయిలో సంచలన ఫలితాలు సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మాకళాశాలకు చెందిన యం. అక్షిత 1000 మార్కులకు గాను 993(2350206423) సాదించా రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం నిలిచారు. బై.పి.సి విభాగంలో లో నిషాత్ ఫాతిమా 987/1000(2350200481), ఎ. పూజిత 987/1000(2350201088) ప్రదమ సంవత్సరం యం.పి.సి విభాగంలో షేక్ అఫ్రీన్ 467/ 470(2350101061) యం.డి. అబ్దుల్ రెహమాన్ 467/ 470(2350106887), బద్దం సాయి శ్రీ 466, గజ్జల పూజిత 466, గోళి శ్రీవర్షిణి 466, వడ్డి పూజిత 466, మనుపాటి మణిదీప్ 466, జెల్ల చందు 466, మరియు బై.పి.సి విభాగంలో షెహనా అలీఖాన్ 435/ 440(2350102488),వంటి అత్యుత్తమ మార్కులతో అత్యధిక ఏ' గ్రేడ్ లు సాధించి మొదటి స్థానంలో మా విద్యాసంస్థ నిలిచిందని కళాశాల యజమాన్యం తెలిపింది. కళాశాలలో నిరంతరం నిర్వహించిన పరీక్షలు ,అధ్యాపకుల శిక్షణ వలన అత్యుత్తమ ఫలితాలను సాదించారు. ఇట్టి ఫలితాలు సాదించిన విద్యార్థులకు తోడ్పడిన అధ్యాపకులకు గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్ రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణా రెడ్డి అభినందించారు.

గీతాంజలికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు

నవతెలంగాణ -నల్గొండ

గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి విజయ విజయ డంక మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి ఇందు 992, జి లికిత రెడ్డి 987, ఎన్ రాజేశ్వరి986, వై శివకృష్ణ 986, వి చందు రెడ్డి 986, ఎం అంజలి 983, ఎం చరణ్ తేజ 983, బైపీసీలో జి శ్రావణి980 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ లో ఆర్ నిఖిల్ 466 , సిహెచ్ సౌమ్య 464, కే లికిత 464, డి శ్రావణి 464, బైపీసీ విభాగంలో సిహెచ్ చంద్రిక436, ఎన్ పూజిత433, ఉత్తమ మార్పులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, డైరెక్టర్లు విమోచన రెడ్డి, రాజేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అభినందించారు

ఇంటర్ ఫలితాల్లో జయ విద్యార్థుల కేతనం



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో జయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జల్లా పద్మ మంగళవారం తెలిపారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో గుజ్జచందన 470 మార్కుల గాను 465 మార్కులు, బైపీసీ విభా గంలో సీహెచ్ గాయత్రిమణి 470 మార్కుల గాను 422 మార్కులు, ఎస్కే సమ్రిన్ 421 మార్కులు సాధించినట్లు వివరించారు.ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు, కృషి చేసిన అధ్యాపకబృందాన్ని కళాశాల యజమాన్యం అభినందించింది.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ కే.వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ కే సత్యంబాబు మంగళవారం తెలిపారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జి.జయశ్రీ, జి.శ్రీనివాస్ 1000 మార్కుల గాను 989 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచామన్నారు.బైపీసీ విభాగంలో 1000 మార్కులగాను 985 మార్కులు సాధించి ఎం.మానస రాజ్ టౌన్‌ఫస్ట్ ర్యాంకు సాధించామన్నారు.900 మార్కులకు పైగా 89 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 440 మార్కులగాను ఏ.లతాస్నీ 434 మార్కులు, ఎండి రొకియా యూనిసావేగం 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించినట్లు వీరితో పాటు 400 మార్కులకు పైగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంకులో నిలిచినట్టు వివరించారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో భవిత విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ ఫలితాల్లో భవిత కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ మారం వెంకటరెడ్డి మంగళవారం తెలిపారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బయ్య శివాని 470 మార్కులకు గాను 467 సాధించి రాష్ట్ర స్థాయి లో రెండవ ర్యాంక్ సాధించాడన్నారు.అదేవిధంగా 6గురు విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారని తెలిపారు.బైపీసీ విభాగంలో రాయిరాలా లిఖిత 440 మార్కులకు గాను 424 సాధించి కళాశాలలో ప్రథమస్థానంగా నిలిచిందని చెప్పారు. పదిమంది విద్యార్థులు 380 మార్కులకు పైగా సాధించారని పేర్కొన్నారు.సెకండియర్ ఎంపీసీ విభాగంలో జై.భవాని 1000 మార్కుల గాను 984 సాధించాడన్నారు. 32 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో నర్సింగ దివ్య 1000 మార్కులగాను 964 సాధించిందన్నారు.పదిమంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారని వివరించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఏవీఎం ప్రభంజనం



నవతెలంగాణ- నకిరేకల్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో ఏవిఎం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ కందాళ పాపిరెడ్డి తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఎ.మానస, పి.గణేష్, బీపీసీలో ఎస్.సూర్యతేజ . కె. సింధు, సీఈసీలో ఎ.శ్రావణి. ఎ.శివ. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జె.స్రవంతి. బీపీసీలో పి.పారిజాత, సీఈసీలో జి.రాంచరణ్ ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కందాళ శ్రీకాంత్ రెడ్డి. ప్రిన్సిపాల్ కందాళ స్వప్నారెడ్డి, పీఆర్వో పూర్ణచందన్ రెడ్డి, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



బీఎన్‌రెడ్డి ఆశయాలను సాధించాలి

- వర్ధంతి సభలో జూలకంటి



నవతెలంగాణ- మిర్యాలగూడ

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ బి.ఎస్.రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు ఎం సి పి ఐ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఉన్న బి.ఎస్.రెడ్డి విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలు సాగించాలని కొనియాడారు ఆయన చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో యువకులు బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల వెంకటేశ్వర్లు బిఎస్పి రాష్ట్ర నాయకులు డాక్టర్ జె రాజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకురాలు పద్మ బీసీ సంఘం నాయకులు మారం శ్రీనివాస్ వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, నాయకులువిశాలాంధ్ర మోహన్ నాయక్ కాశి కిరణ్ వీరయ్య జ్యోతి సైదులు సిద్ధూ కవిత కొండల్ స్నేహ మౌనిక సుకన్య సందీప్ మహేష్ పాల్గొన్నారు.



పేదలకు అండ ఎర్రజెండానే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. మేడే సందర్భంగా శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామంలో జెండాను ఎగురవేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పేదలకు కష్టాలు, కన్నీళ్లు ఉన్నంత కాలం ఎర్రజెండా వారికండగా ఉంటుందన్నారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు. సమస్యలపై పోరాడే ఎర్రజెండా ప్రజలు అండగా ఉండాలని ఆమె కోరారు. దేశవ్యాప్తంగా బీజేపీ మతోన్మాద అరాచకాలు పెరిగిపోయాయని, వాటిని తిప్పికొట్టడం ఎర్రజెండాల వల్లనే సాధ్యమవుతుందని చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించే శక్తులతో కలిసి పోరాటాలు నిర్మిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సీనియర్ నాయకులు తేలు కుంట్ల జగన్ కల్హారి లింగయ్య డెంక లింగయ్య, మండల నాయకులు ఎర్ర రమేష్, మక్కా బుచ్చి రాములు ,శీను, గుండ్లపల్లి వెంకన్న, గుండాల సత్యనారాయణ, కిరణ్ కుమార్ ,ముద్రే సత్తయ్య, నాగరాజు ,నర్సయ్య,లింగయ్య కుర్ర అంజయ్య ,కప్పల శీను, పర్వతం మల్లయ్య, రాములమ్మ లింగమ్మ ,శోభ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ- ఆలేరురూరల్

సామాజిక సేవలో పూర్వ విద్యార్థులు భాగ స్వాములు కావాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.మంగళవారం గుండ్లగుడెంలోని కేబీఆర్ గార్డెన్‌లో మండలంలోని శారాజిపేట లోని ఉన్నత పాఠశాలలో 1989-90 పదవ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు వెంకటేష్, బాబు,మురళి, రాములు, అశోక్, బాలరాజు, రమేష్, విజయ, అరుణ, సుభద్ర, గౌసియా,వెంకటయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవన నిర్మాణానికి

నిధులు మంజూరుచేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని సర్వేనెంబర్ 50లో నూతన కోర్టుకు రెవెన్యూ అధికారులు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించారని, నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరుచేయాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ న్యాయవాదులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన కోర్టు భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు ఏర్పాటుచేస్తామని చెప్పినట్టు న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ జక్కర్తి శేఖర్, మహిళా రిప్రజెంటేటీవ్ స్వాతి, సీనియర్ న్యాయవాదులు తడక మోహన్, కానుగు వెంకటయ్య, మక్తాల్ నర్సింహా, నాగరాజు, శ్రీశైలం, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా ఉన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక



చిట్యాలటౌన్:పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి అధ్యక్షతన నల్లగొండలో మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో చిట్యాల మండల శాఖ గౌరవ అధ్యక్షులు గా శ్రీ బాదం బిక్షపతి , అధ్యక్షులు గా రెబల్లె శరత్ , ప్రధాన కార్యదర్శిగా బండ విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకరి బిక్షం గౌడ్ , రాష్ట్ర గౌరవాధ్యక్షులు మారెడ్డి అంజిరెడ్డి , నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ , చిట్యాల మండల సీనియర్ సభ్యులు కృష్ణమూర్తి , మల్లికార్జున్ , సత్తయ్య , దంతూరి సైదులు గౌడ్ , గరిశే అంజయ్య , కరుణాకర్ , లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

బుధవారం 10 మే 2023

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ- కేతెపల్లి

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి అన్నారు. కేతెపల్లి గ్రంథాలయంలో మరుగుదొడ్డి ప్రహరీ గోడ నిర్మాణానికి మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మౌలిక వస్తువుల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి కాంట్రాక్టర్ ప్రవీణ్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి జోగి రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధప్రతిపాదికన ధాన్యం కొనుగోలు చేపట్టాలి



● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

ఐకేపీ కేంద్రాల్లో యుద్ధప్రతిపాదికన ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని బుగ్గ బాయ్ గూడెంలో ఐకేపీకేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రాల్లోని ధాన్యానికి మద్దతుధర చెల్లించాలని, నాణ్యతపేరుతో ధర తగ్గించవద్దని డిమాండ్ చేశారు.45 రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండకు ఎండి,వానకు తడిసిపోవడం వలన రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు.కేంద్రాల్లో టార్పాలిన్లు, మంచినీరు,కరెంట్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలగకుండా ప్రతి గింజనూ కొనుగోలుచేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు.నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు వేగవంతం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు.అకాలవర్షాలకు అక్కడక్కడా ధాన్యం తుడుస్తుందని కావున రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రైతుసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.వారి వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,డీవైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులు రవినాయక్, వేములపల్లి వైస్ఎంపీపీ పాదూరు గోవర్ధన శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్తను సక్రమంగా వేరు చేయాలి



● అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నవతెలంగాణ -కేతపల్లి

గ్రామాలలో చెత్తను వేరే నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ దానికి అధికారులను ఆదేశించారు. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామపంచాయతీలో ప్రక్రియ నర్సరీలను ఆయిల్ ఫామ్ తోటలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సాగ్రిగేషన్ ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియ ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాల్సిందిగా ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు సాగ్రియేషన్ నిర్వహణ సక్రమంగా నిర్వహించి ఫోటోలు పంపించాల్సిందిగా తెలియజేసినారు. అనంతరం ఇనుపాలన గ్రామపంచాయతీలో ఆయిల్ ఫామ్ నర్సరీ పరిశీలించి నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ హార్టికల్చర్ సిబ్బంది సంగీత విద్యాసాగర్ , ఇంపాముల గ్రామ సర్పంచ్ జాల వెంకటరెడ్డి ఉన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం



● వ్యకాస జిల్లాప్రదాన కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-కట్టంగూర్

కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రదాన కార్యదర్శినారిఐలయ్య విమర్శించారు.మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటి పాముల గ్రామ లో జరుగుతన్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను.అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని అలాగే చట్టం స్ఫూర్తికివిరుద్ధంగా నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన 272రూపాల కూలి ఎక్కడ కూడ రావడం లేదని ముఖ్యంగా ఎండలను దృష్ట లో పెట్టుకోని మె నెలలో కొలతలతో నిమిత్తం లేకుండ ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్య లు తీసుకోవాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నా వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కూలీల కనీస వేతనాల జీవోలను సవరించి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం మండల అధ్యక్షులు ఇటికల సురేందర్ ఎపి కడెం రాంమోహన్ యఫ్ఏ లక్ష్మణ్ మండలానికి సభ్యులు రమేశ్.గ్రామ అధ్యక్షులు నక్కలవినోద, కార్యదర్శి చిట్టిపాక రమేశ్ నాయకులు దాసరి చంద్రకళ,రొడ్డ లావణ్య, తండు విజయ, గంటేకంపు జానకమ్మ, బొల్లజ్యోతి, బేజవాడ పద్మావతి, సింగూరు లక్ష్మీ పాల్గొన్నారు.



దోటి రవీందర్ ఆశయాలను నెరవేర్చాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ- చందూర్

దోటి రవీందర్ ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుపల మండల పరిధిలోని వెల్మ కన్నె గ్రామంలో మంగళవారం దోటి రవీందర్ స్థూపావిష్కరణ చేశారుఅనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయన చేసిన సేవలుమరువలేనివని వారు కొనియాడారు. ఆ పార్టీ కోసంఆయన ఎంతో కృషి చేశారని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనివారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య,దోటి శేఖర్, పడసబోయిన యాదగిరి, దోటి సత్తయ్య, శెట్టి గల అబ్బయ్య, నరసింహ, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

● సీఐటీయూజిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ

నవతెలంగాణ -నకిరేకల్



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకెపి వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఐకెపి వివోఏలు చేస్తున్న సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని లక్ష్మీనారాయణ సందర్శించి మాట్లాడారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో సుమారు 18 వేల మంది వివోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి రూ. 3900 వేతనంతో పని చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాల మీద ఆశతో వేతనాలు పెరుగుతాయని, పర్మనెంట్ అవుతామని 9 సంవత్స రాలుగా కళ్ళు కాయలు కాసేలాగా చూసి గత్యంతరం లేకనే సమ్మెలోకి వెళ్లారని ఇప్పటికీ 23 రోజులు గడుస్తున్నా ప్రభుత్వానికి కనీసం చలనం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షులు గొర్ల యాదగిరి, మండల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా లలిత, శ్రీలత, యూనియన్ నాయకులు బాలకృష్ణ, నవనీత ,రేణుక ,లక్ష్మి పాల్గొన్నారు.

అరోరా కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ గౌరై వెంకారెడ్డి, అశ్విని మంగళవారం తెలిపారు.జూనియర్ ఎంపీసీలో కళాశాల చెందిన పి.శ్రావణ్ 465/470, ఏ.శివాని 464, ఆఫరా ఏరం 464, బి.త్రిషల్ 464, రిత్విక్ ప్రేమ 463, ఎం. దీక్షిత 460, ఈ.తేజశ్రీ 460, ఏ.మంగ్తా460, బి.సాయిలక్ష్మణ్ 459, శిల్పారెడ్డి 459, సీహెచ్.గౌతమ్ 457 మార్కులు సాధించారన్నారు.సీనియర్ ఎంపీసీలో టి.రాఘవ 980/1000, బైపీసీలో హనుమ 965 మార్కులతో టౌన్‌ఫస్ట్ నిలిచినట్లు తెలిపారు.900 మార్కులతో 20 మంది విద్యార్థులు 400 మార్కులతో జూనియర్ ఇంటర్ 25 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు



రోడ్డెక్కిన అన్నదాతలు

● తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కారు.మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులోని ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం రైతులు ఆందోళనకు దిగారు.వీరికి కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించిందని చెప్పడం వరకే ఉందన్నారు.కొనుగోలు మాత్రం జరగడం లేదని సర్కారు తీరుపై మండిపడ్డారు.ఐకేపీ సెంటర్లలో ధాన్యం పోసి 15 రోజులు దగ్గర పడుతున్న కొనుగోలు చేయడం లేదన్నారు.ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు.ఇకనైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని వేడుకున్నారు.రైతుల ఆందోళనతో కోదాడ-జడ్చర్ల రహదారి వెంట కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ స్తంభించింది.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింపచేశారు.

లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలి

- వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా కేంద్రాలను సందర్శించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైస్‌మిల్లర్లకు కేటాయించిన ధాన్యం దిగుమతి లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు.మంగళవారం మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.అంతకుముందు వ్యవసాయ అధికారులు మానిటరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్ల సూచన మేరకు ధాన్యం దిగుమతి లక్ష్యాన్ని తగ్గించామని తెలిపారు.సన్నరకం ధాన్యం ఎక్కువగా దిగుమతి చేసుకోవడం వల్ల మిల్లులలో స్థలం లేకపోవడంతో మిల్లర్ల సూచన మేరకు ధాన్యం దిగుమతి లక్ష్యం 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లక్ష్యం ఇచ్చినట్లు తెలిపారు.ఇందులో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుమతి చేసుకున్నారన్నారు. మిగిలిన 40 వేల టన్నుల ధాన్యం దిగుమతి వెంటనే చేపట్టాలని సూచించారు. ధాన్యం తక్కువ దిగుమతి చేసుకున్న మిల్లర్లు తమ కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు.కొన్ని మిల్లులకే ధాన్యం అలాట్మెంట్ చేయడం కాదని, లోడింగ్ బట్టి ఆయా మిల్లులకు విభజించి పంపిణీ చేయాలని కోరారు.అన్ని మిల్లులకు ధాన్యం వెళ్ళే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు కొనుగోలుకేంద్రాలకు వెళ్లి ధాన్యం నాణ్యతను పరిశీలించి సర్టిఫైడ్ చేయాలని ఆదేశించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు.ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏడీఏ నాగమణి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి,మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్,కార్యదర్శి వెంకటరమణాచౌదరి, సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్‌సింగ్, వ్యవసాయ, మానిటరింగ్ అధికారులు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ విద్యార్థులతో నీలగిరి ప్రభంజనం

నవతెలంగాణ- నల్లగొండ



ఇంటర్ ఫలితాలలో అతి సాధారణ గ్రామీణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి నీలగిరి కళశాలను జిల్లాలో అగ్ర భాగాన నిలిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి తెలిపారు.ఇంటర్ 2022 - 2023 విద్యా సంవత్సరం ఫలితాలతో నీలగిరి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ పతాకం ఎగురవేశారు. ద్వితీయ సం॥ ఫలితాలలో మా విద్యార్థులు ఎస్ వైష్ణవి ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 981 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకును. జె వెన్నెల బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను, 976 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకులతో పాటు 36 మంది మార్కులకు పైగా 900 సాధించారు.ఇంటర్ మొదటి సం ఫలితాలలో మా విద్యార్థు లు మానస ఎంపీసీ విభాగంలో 470 మారులకు 456 మార్కులు ఆర్ మమత బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 416 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకులతో పాటు 23 మంది విద్యార్థులు 400 పైగా ఉత్తమ ఫలితాలు సాధించారు. సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం


● బైపీసీ సెకండియర్ లో రాష్ట్రస్థాయి ర్యాంకు, జిల్లా ఫస్ట్ ర్యాంకు

నవ తెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



ఇంటర్మీడియట్ ఫలితాల్లో నల్గొండ పట్టణంలోని చర్లపల్లి లో ఉన్న ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం వెలువడిన ఇంటర్ పలితాలలో సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి ఎస్ఆర్ విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. బైపీసీ సెకండియర్ లో కళాశాలకు చెందిన బి. అరవింద్ 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకుతో పాటు జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో జి.సిరిని 987 మార్కులు, ఎంపీసీ ఫస్టియర్ లో ఎం. వైశాలి 466, వి. యోగేష్ 465, బి. అక్షిత 464 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్ లో వి.విన్ని 433 మార్కులు సాధించి పట్టణంలో టాప్ గా నిలిచారు. ఉత్తమ మార్కులతో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మెన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, కమలాకర్, ఏజెడ్ఐ సంతోష్ రెడ్డి, ఏఓ సరిత రెడ్డి తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల ప్రభంజనం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటర్ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. సీనియర్, జూనియర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారన్నారు.జూనియర్ ఎంపీసీలో సీహెచ్.పవన్‌కుమార్ 467/470 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధిం చాడన్నారు.జి.హాస్మిత 464 మార్కులు, బి.చరిత, ఆర్. శ్రవణ్‌కుమార్‌లు 463 మార్కులు,ఈ ప్రణీత 461 మార్కులు, బైపీసీ విభాగంలో పి.సంజన 432/440,ఎస్‌కె.సమీర్ 429 మార్కులతో జిల్లా టాప్‌గా నిలిచారన్నారు. సెకండియర్‌లో ఎం.శ్రీజ 991/1000 మార్కులతో టౌన్ ఫస్ట్,జే. వర్ష 989, ఆర్ అఖిల 987, ఈ.జ్యోతి 983, ఎస్.జీవన 983, సీనియర్ బైపీసీలో వి.పూజశ్రీ 987 మార్కులతో టౌన్ ఫస్ట్, బి.మేఘన 985, ఆర్.అక్షయ 985, పి.హేమ 980 మార్కులతో అగ్రగామిగా నిలిచినట్లు స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఐఐటీ నీట్‌లతో పాటు ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక కళాశాల కేఎల్ఎన్ అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతో పాటు డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పీఎల్ఎన్‌రెడ్డి అభి నందించారు.

ఇంటర్ ఫలితాల్లో సినాప్సి కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇంటర్ ఫలితాల్లో సినాప్సి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల డైరెక్టర్లు టి.సురేందర్‌రెడ్డి, జే.గిరిధర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కే.అభివేదన్ 987/1000 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచాడన్నారు.ఎన్.రిషిత 972, ఈ.కావ్య 966, ఎన్.చరణ్ 957, సీనియర్ బైపీసీలో డి.దినేష్ 970, బి.మీనాక్షి 951, ఆర్.రాజేష్, 936, సీహెచ్.మహిమ 934 మార్కులు సాధించారన్నారు.జూనియర్ ఎంపీసీలో జి.గేయవర్షిని 462, టీ.నితిన్ 460, ఎస్‌కే. సన 441, వి సాయిశ్రీ 432,టి.నవీన్ 431, జూనియర్ బైపీసీ విభాగంలో ఆర్.సాయిశ్రీనిత 431/440 మార్కులు సాధించారన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 10 మే 2023



ఉచిత సమ్మర్ కబడ్డీ శిక్షణ

నవతెలంగాణ కోదాదరూరల్

పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఖేలో కబడ్డీ ఆధ్వర్యంలో బాల, బాలికలకు ఉచిత కబడ్డీ శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులుఈ సదవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.ఈ క్యాంప్ లో ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసి ఖేలో ఇండియా అకాడమీకి తీసుకుంటారన్నారు.అర్హత గల క్రీడాకారులు 12 నుండి 20 సంవత్సరాల లోపు ఉండి ఒరిజినల్ ఆధార్‌కార్డ్ పాస్‌ఫొటోతో సంప్రదించాలన్నారు.పూర్తి వివరాలు 9912381165కు సంప్రదించాలన్నారు.

సమ్మెపేరుతో బంగారు భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దు

- తిరిగి విధుల్లో చేరండి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరాలని కలెక్టర్ వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సమ్మెలో కొనసాగడం చట్ట విరుద్ధమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో విధులలో చేరేందుకు ఒక అవకాశం ఇచ్చిందన్నారు.వీధుల్లో చేరని వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నట్లు స్పష్టం చేశారు.సమ్మె పేరుతో బంగారు భవిష్యత్ ఆగం చేసుకోవద్దని సూచించారు.



ఇంటర్ ఫలితాలలో 'సూర్యాపేట నారాయణ'విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో నారాయణ కాలేజీ ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం గర్వంగా వుందని నారాయణ కాలేజ్ కో డీన్ కీసర వెంకటరెడ్డి, ఏజీఎం షకీల్ తెలిపారు.మంగళవారం ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో స్థానికంగా వారు మాట్లాడారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో సూర్యాపేట నారాయణ జూనియర్ కాలేజీ ఎంపీసీ ప్రథమసంవత్సరం విద్యార్థిని అనుగు అభినవి 470/ 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ సాధించిందన్నారు. 466 మార్కులను లోహిత్, ప్రసన్న లక్ష్మి, సమ్మిలు, సాధించారని, కె.ప్రతిష్ట 465 మార్కులను, యర్రంశెట్టి లావణ్య, రుద్రంగి శ్రీకళ 464 మార్కులు సాధించారని ఆయన వివరించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతో నారాయణ కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి, ఏఓ కృష్ణంరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన 'పినాకిల్'విద్యార్థి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ స్కూల్ విద్యార్థి శీలోజు వికాస్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను 465/470 సాధించాడని ఆ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ తెలిపారు.స్కూనేరేడుచర్ల పట్టణానికి చెందిన శీలోజు సురేంద్రాచారి, శీలోజు సుమలత కుమారుడు వికాస్ హైదరాబాద్ నారాయణ మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలలో 465/470 మార్కులు సాధించి సత్తా చాటాడన్నారు. శీలోజు వికాస్ పదవతరగతి వరకు విద్యాభ్యాసం నేరేడుచర్ల "పినాకిల్" స్కూల్‌లోను విద్యనభ్య సిస్తున్నాడన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన వికాస్‌ను తల్లిదండ్రులతో పాటు పినాకిల్ స్కూల్ విద్యా సంస్థ చైర్మన్,పట్టణ పుర ప్రముఖులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో 'స్పందన' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నేరేడుచర్ల



మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సెకండియర్ బైపీసీలో పి. మంజుల 934/ 1000 మార్కులు సాధించి డివిజన్ ర్యాంక్, మండల ఫస్ట్ ర్యాంక్. సాధించి నది. సెకండియర్ బైపీసీలో చిత్రం చెందు 869, సెకండ్ ఎంపీసీ ఉప్పాడ సరయు 842, కె.విజయలక్ష్మీ 839, కొండ సాయికుమార్ 836 మార్కులు సాధించారన్నారు.మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు సతీష్, ఆంజనేయులు, నాగ ప్రసాద్, సైదులు అభినందించారు.



ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన అభినవి

- అభినందించిన జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కృష్ణయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో నారాయణ జూనియర్ కాలేజీ,సూర్యాపేట బ్రాంచి విద్యార్థిని ఏనుగు అభినవి ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి జె కృష్ణయ్య అభినందించారు.అదేవిధంగా 470 మార్కులకు గాను 460 మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులను అభినందించిభవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రమోహన్‌రెడ్డి, ఆర్ఐ గుత్తికొండ రమేష్‌రెడ్డి,ఏజీఎం మహమ్మద్ షకీల్, ఏఓ మన్నెకృష్ణంరాజు,గణిత ఉపాధ్యాయులు రామకోటి, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన బీఎన్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రాంతంలో నిజాం నవాబు నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం పోరాటం చేసిన మహాయోధుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 60 ఫీట్‌రోడ్డులో బీఎన్.రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంరజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పర్చడంలో బీఎన్.రెడ్డి కీలక పాత్ర పోషిం చారన్నారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటంతో వేలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ జరిగిందని తెలిపారు.బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరిరావు, నెమ్మాదివెంకటేశ్వర్లు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు గోవిందు ,జె.నర్సింహారావు, చినపంగి నర్సయ్య, ఎం.శేఖర్, ఎం.రాంబాబు, ఎం.సుందరయ్య, మల్లు వెంకటరామిరెడ్డి, సీతారాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశార్చు.మంగళవారం సీపీఐ(ఎం),తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం), రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.చేతికొచ్చిన పంటను అమ్మడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలకు తీసుకెళితే సరైన సౌకర్యాలు లేక వర్షంలో పంట కొట్టుకుపోయిన పరిస్థితి ఉందన్నారు.ఐకెపి కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్దవ్వడంతో ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు.వెంటనే అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంటాలు వేసిన ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని అన్నారు. లోడింగ్, అన్లోడింగ్, హమాలీల విషయంలో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి ధాన్యం కాంటాలు ఎగుమతి అయ్యే విధంగా చూడాలన్నారు. తేమ,తాలుపేరుతో మిల్లర్లు బస్తాకు ఐదు కిలోల చొప్పున తరుగు తీయడం సరికాదన్నారు.లోడింగ్ అయిన ధాన్యం బస్తాలను మిల్లర్లు అన్లోడ్ చేసుకునే విషయంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు.వడగండ్ల వానతో మామిడి, బత్తాయి, నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.జిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు గ్రామాలలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవిందు, వేల్పుల వెంకన్న,జె.నర్సింహారావు, మేకనబోయినశేఖర్, చినపంగి నరసయ్య, దేవరం వెంకటరెడ్డి,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామ్‌రెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, వజ్జే శ్రీను, ఉప్పలయ్య, వీరారెడ్డి, సత్యనారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, స్టాలిన్‌రెడ్డి, జ్యోతి, లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు సాయికుమార్, సుందరయ్య సీతారాములు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమమార్కులు సాధించిన కవిత శ్రీవిద్య కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-కోదాదరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాలలో కవిత శ్రీ విద్యా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించారని ఆ కళాశాల యాజమాన్యంపేర్కొంది. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ఓరుగంటి సాహితి 1000 మార్కుల గాను 991, బెజవాడ సాయి చంద్రిక 991 , ఏ యశ్వంతాచారి 990, ఎం.తరుణ్‌కుమార్990, ఐ.నిహారిక 990, కే.లహరి 990, జి సంజన 988, గద్దెమన్విత్ 988, కోపూరి ఉదయశ్రీ 987 సాధించారన్నారు. కాసాని విజయ్‌కుమార్ 987, మహంకాళి రేవతి 987, పుట్టపాక దీపిక 987, రావిళ్ల అంకిత 986,నాంచార్ల హర్షిత 985, ఎస్ రఘు 984, కొరివి కార్తీక్ 984, పెండెం నవీన్ 983, టి.శివనందిని 982 , బి కావ్య 982, పి.శ్రీహరి 982 ,సిహెచ్ ధరణి 982,పి.రమ్య 981 సాధించారన్నారు. ఎస్ కె ఆశిష్ 981 మార్కులు, ఎండి ముషారఫ్ 980మార్కులు, సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో జి లక్ష్మీనరసింహ 987 , జీ శశికుమారి 980, కే సుప్రియ 979 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ అతియా సుల్తానా 470 మార్కులు గాను 465 మార్కులు, చందోలు వంశీ 464, వల్లపు దాసుఅనూష 464 ,నాగుబండి నందన 463, నిడికొండ కృతిక్ రోషన్ 463, రంగు రుచిత 461, బూరగుమ్మల ధరణి 460 సాధించారన్నారు. మార్కులుసాధించిన విద్యార్థిని విద్యార్థులను శ్రీవిద్య కవిత కళాశాల యాజమాన్యం అధ్యాపకులు అభినందించారు.

గురుకులంలో మెరిసిన నేరేడుచర్ల విద్యాతేజం

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండలకేంద్రానికి చెందిన గడ్డంశ్రీజిత సంగారెడ్డిలో గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించినది. ఈ సందర్భంగా ఈ రోజు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ తెలంగాణ వెలువరించిన ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించినది. ఇట్టి విజయంలో అధ్యాపకుల పాత్ర గణనీయమైనది. తల్లిదండ్రులు బేకరి నిర్వహిస్తూ తగిన తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకులంలో నామమాత్రపు ఖర్చుతో ఇంటర్మీడియట్ విద్య ముగిసింది. భవిష్యత్ లక్ష్య సాధన పబ్లిక్ సర్వెంట్ గా నియామకం అయి ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని అందుకు తగిన తోడ్పాటును అందిస్తారని ఇట్టి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం

మెరిసిన పేదింటి విద్యా కుసుమాలు

నవతెలంగాణ-సూర్యాపేట





రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య తెలిపారు.సెకండియర్ ఫలితాలలో బైపీసీలో ఇంగ్లీష్ మీడియంలో కొమ్ము ప్రశాంతి 979/1000, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో కర్నాటి స్వాతి 923, సీఈసీ లో లక్ష్మి వినీల 878, ఒకేషనల్ ఎల్ఎండీటీలో బొడ్డు నిఖిల్ 957 మార్కులు సాధించా రన్నారు.ఫస్టియర్ ఫలితాలలో సీఈసీ ఇంగ్లీష్ మీడియంలో కే వినయ్ 462, హెచ్ఈసీలో సీహెచ్.తేజస్వి 460,ఒకేషనల్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్‌లో ఎన్.శంకరాచారి 485 మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. కళాశాలలో నిర్వహించిన స్టడీ అవర్స్‌ను వినియోగించుకొని 15 మంది విద్యార్థులు 950 మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో టౌన్‌నెంబర్‌వన్‌గా 'శ్రీనిధి'విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-సూర్యాపేట

మంగళవారం ప్రకటించిన ఇంటర్‌ఫలితాల్లో సీనియర్ ఇంటర్లో శ్రీనిధి కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ యాదవరెడ్డి తెలిపారు.కళాశాలకు చెందిన పి రమ్యశ్రీ -989,ఎం రాజశ్రీ 987, సమీనా987 లు టౌన్ నెంబర్ వన్ ర్యాంకులతో పాటు 950కి పైగా 40 మంది విద్యార్థులతో పాటు జూనియర్ ఇంటర్ విభాగంలోనూ 460 లాంటి అగ్రశ్రేణి మార్కులతో పాటు 400 పైగా 100 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.ఈ సందర్భంగా కళాశాలవిద్యార్థులను ఆయన అభినందించారు. ప్రతిఏడాదీ తాము నెంబర్‌వన్‌గానే ఉన్నామన్నారు.ఈసారి కూడా ఆ స్థానాన్ని పదిలపరుచుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు పరుశరాం, మల్లారెడ్డి,అధ్యాపక బృందం పాల్గొని విజేతలను సన్మానించారు.

జాతకాల పేరిట రూ.లక్షలు గుంజుతున్న దొంగ స్వామి

- దేహశుద్ధి చేసిన స్థానికులు
- జర్నలిస్టులమని చెప్పి దొంగ స్వామిని దోచుకున్న వైనం

నవతెలంగాణ-కోదాదరూరల్

జాతకాల పేరిట రూ.లక్షలు గుంజుతున్న దొంగస్వామిని పట్టణవాసులు పట్టుకొని దేహశుద్ధి చేసిన సంఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది.పట్టణ పోలీస్‌స్టేషన్ కూతవేటు దూరంలోనే ఉన్న సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం నడుపుతున్నాడు.నిరుపేద అమాయక ప్రజలే టార్గెట్ చేస్తూ మోసం చేస్తున్న స్వామిజీని స్థానికులు ఎట్టకేలకు పట్టుకున్నారు. కుటుంబానికి చేతబడి చేశారు.. అది నేను నయం చేస్తానని నమ్మబలికి లక్ష రూపాయలు దండు కున్నాడు.నిజం తెలుసు కున్న బాధితులు లబోది బోమంటూ స్వామిజీని నిలదీశారు. బాధితులు 100కు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకొచ్చింది. స్వామీ జీని నిలదీసే వీడియోలు వైరల్ కావడంతో ఈ తంతు బయటపడింది. కొంతమంది జర్నలిస్టుల మని చెప్పి దొంగ స్వామిని దోచుకున్నారు అని పలువురు చర్చించుకుంటున్నారు.పోలీసులను వివరణ అడుగగా ఇంతవరకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.





జీరో షాడో

నవతెలంగాణ-కోదాదరూరల్

మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 12:12 నిమిషాల సమయంలో జీరోషాడోను వీక్షిస్తూ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి పరీక్షించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీడ కనబడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.ప్రకృతిలో జరిగే ప్రతి చర్యలను మనంపరీక్షిస్తూ విద్యార్థులకు పిల్లలకు తెలియచేయాలని సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చూపిన కుంజివరపు వైష్ణవిదేవి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న కుంజివరపు వైష్ణవిదేవి తండ్రి సురేంద్రకుమార్ మంగళవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000/ 991 మార్కులు సాధించి చదువుకు పేదరికం అడ్డులేదని నిరూపించింది తండ్రి సురేంద్రకుమార్ పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న సమయంలో ప్రైవేట్ కళాశాలలో చదివించే స్థోమత లేకపోవడంతో వైష్ణవిదేవిని ప్రభుత్వ జూనియర్ కళాశాలు జాయిన్ చేశాడు.మారుతున్న సాంకేతిక పరిస్థితులలో ప్రస్తుతం పెయింటింగ్ పనులు కూడా లభించకపోవడంతో అయ్యప్ప స్వాములు గురు స్వామి దిన కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు ఇటువంటి పరిస్థితుల్లో వైష్ణవిదేవి కష్టపడి అత్యధిక మార్కులు సాధించడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి న్యాయవాదులు, కాలువ శ్రీనివాసరావు మరియు విద్యావంతులు వైష్ణవిదేవిని అభినందించారు.



ఇంటర్ ఫలితాలలో 'రేస్ ఐఐటీ మెడికల్'అకాడమీ ప్రభంజనం

నవతెలంగాణ-కోదాదరూరల్

ఇంటర్ ఫలితాలలో రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ రాష్ట్రస్థాయి సెకండ్ ర్యాంకులు ముగ్గురు విద్యార్థులు సాధించి ప్రభంజనం సృష్టించిందని ఆ విద్యాసంస్థల చైర్మెన్ బాణాల వసంతవెంకట్‌రెడ్డి తెలిపారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూనియర్ ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన గుడవర్తి హర్షిని 466/470, కంచర్ల అక్షర 466/470, నెల్లూరి ప్రవంతి 466/470, జూనియర్ బైపీసీ విభాగంలో షేక్ రుక్సానా 431/440 , సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఉయ్యాల అక్షర సమైక్య 991 /1000, వేమూరి రామ్ చరణ్ 991/1000, సీనియర్ బైపిసి విభాగంలో కుందూరి హరిణి 983/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో జేఈఈ మెయిన్స్, అడ్వాన్సుడ్. మెడికల్ విభాగంలో ర్యాంకులు సాధించడంతో పాటు, రాష్ట్రస్థాయిలో ఇంటర్ విభాగంలో ఉన్నతమైన ర్యాంకులు సాధిస్తున్నామని, భవిష్యత్తులో రానున్న ఫలితాలలో కూడా మా సంస్థ ముందంజలో ఉంటుందని తెలిపారు, విద్యార్థుల ర్యాంకులకు కృషిచేసిన అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.కృష్ణారావు, కళాశాల డీన్ ఆర్కె, నర్సింహారెడ్డి, ఎంజీ.రెడ్డి,రవితేజ, శేషాద్రి, జియావుద్దీన్ అడ్వకేట్ ఉయ్యాల నర్సయ్య వేమూరి కృష్ణయ్య, అడ్వకేట్ శరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయం

- నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం.వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-నూతనకల్

ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఆ పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం వివిధ కాలేజీలలో విద్యనభ్యసించి రాష్ట్ర సాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పరీక్షల్లో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఇంటర్ ఫస్టియర్‌లో 470 మార్కులకుగాను ఆకుల వైష్ణవి 465,ఆకుల మధుశ్రీ,464, చామకూరి దీక్షిత 464, కొలిచెల్మ సాయి సిద్దార్థ463, దరిపెల్లి ఇందుమతి461, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకుగాను పులుసు ఉదయశ్రీ 984 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మారగానివిజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్,రమేష్, సందీప్, యశ్వంత్, సాయి రాం, వీర న్న, రాజేశ్వరి, శ్రీలత, మా ధవి, ప్రియాంక పాల్గొన్నారు.

పహిల్వాన్‌పురంలో కంటి వెలుగు

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు



కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సువర్ణ కుమారి, ఎంపీటీసీ చేగురి భారతమ్మ గోపాల్, మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, డాక్టర్ తేజస్విని, ఏఎన్ఎం పద్మావతి, లక్ష్మి ,ఆపరేటర్ కయుముద్దీన్, ఆయేషా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చర్చలకు పిలవాలి

నవతెలంగాణ-గుండాల

11రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులు మానుకొని ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. వారి నాలుగేళ్ళ ప్రొబేషన్ గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమ్మెను విరమింపజేయాలనికోరారు.

నేడు పదవ తరగతి పరీక్ష ఫలితాలు

- **జిల్లా వ్యాప్తంగా 8987 మంది పదవ తరగతి విద్యార్థులు**
- **ప్రయివేటుగా 2549 మంది విద్యార్థులు**

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పదవ తరగతి పరీక్ష యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 8987 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో బాలురు 4360, బాలికలు 4,627 మొత్తం 8987 మంది, ప్రైవేటుగా బాలురు 1437 మంది, బాలికలు 1112 మంది పరీక్ష రాశారు. కాగా పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడుతున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఇంటర్ ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 19 స్థానంలో ఉండగా, సెకండ్ ఇయర్ ఫలితాలలో 22వ స్థానంలో నిలిచింది. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఎన్నో స్థానంలో నిలుస్తుందో రేపటి వరకు వేచి చూడాల్సిందే.

సమ్మె విచ్ఛిన్నం సరికాదు

- **జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో ప్రభుత్వం చర్చలు జరపాలి**
- **నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసనలు**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజాస్వామ్యయుతంగా హక్కుల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రభుత్వ చర్య సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ప్రజాసంఘాల జిల్లాస్థాయి సమావేశం సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి సమస్యలు పరిష్కరించాలని పది రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించాలని, లేనిపక్షంలో ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడం సరికాదన్నారు. నాలుగు సంవత్సరాలుగా గ్రామాల్లో అనేక ఒత్తిళ్ల, ఆటుపోట్లు ఎదుర్కొని విధులు నిర్వహిస్తూ రెగ్యులరైజ్ కాక విధి లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగిన పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి చేయకపోవడంతో కార్యదర్శులు వెట్టిచాకిరి చేస్తూ మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఏ ఉద్యోగానికి లేని ప్రొబేషనరీ కాలం ఈ ఉద్యోగానికే ఎందుకని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యయుతంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులకు గురిచేయకుండా చర్చలు జరపాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండలకేంద్రంలో ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహా, జల్లెల పెంటయ్య, సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, గుంటోజు శ్రీనివాస్‌చారి, చీరిక అలివేలు, వనం ఉపేందర్, మొరిగాడి రమేశ్, నాయకులు చీరిక సంజీవరెడ్డి, రాగీరు కృష్ణయ్య, ఈర్లపల్లి ముత్యాలు, నందీశ్వర్, పల్లె మధుకృష్ణ, బొజ్జ బాలయ్య పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవి కళాశాల ప్రభంజనం



నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్ కళాశాల లకు దీటుగా శ్రీ వైష్ణవి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆయెూష బేగం468/470, ద్వితీయ సంవత్సరం శ్రీ నిత్య 980/1000 మార్కులు ఎంపీసీవి భాగంలో సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు.మొదటి సంవత్సర విద్యార్థులు సాదించిన ఫలితాలుఅయెూషా బేగం468/470,(ఎంపిసి) నవ్య శ్రీ 466, వినూత్న 466, ఫిష అహమద్ 434/440(బైపిసి), కీర్తి 433/440, నవ్యశ్రీ 485/500(సిఇసి) సాయి చందన శ్రీ 461/500,ద్వీతీయ సంవత్సరం విద్యార్థులు1000 గాను శ్రీ నిత్య 986,(ఎంపిసి) ప్రసన్నలక్ష్మి 995 భావన కృతి 980(ఎంఇసి), రితిక 977, వర్షిత 977,(బైపిసి) పూజ 968,(సిఇసి) వైష్ణవి 951 సాధించారు. ఈ సందర్భంగా అత్యధిక ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఫలితాలు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు కళాశాల కరస్పాండెంట్ మదిర మల్లేశం అభినందనలు తెలిపారు.

రోహిత్ చౌదరిని కలిసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరిని మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన జనగాం ఉపేందర్ రెడ్డి హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

టైమ్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం


నవతెలంగాణ - భువనగిరి



నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో భువనగిరి పట్టణంలోని టైమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అన్ని విభాగాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించిన ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ బోటనీ వెంకన్న, యాజమాన్యం అమితేష్ రాయి, అవినాష్ రాయ్ లు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో- ముగ్దం కుస్మిత 466/470, ఏనుగు సింధు ప్రియా 464, షిఫా 464, ఆంచల్ యాదవ్ 463, రాంపల్లి శిరీష 463, దుష్యత్ రెడ్డి 462 అఖిల 461. బైపీసీ విభాగంలో ముల్లె రిషిత, 435/440 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా, జబ 422, మేఘన 416 అంజలి 408, జాస్మిన్ 405, సిఇసి విభాగంలో సాదం వసుంధర 487/500, రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా అస్రా బేగం 475, సాయి ప్రసన్న 474, స్పందన 471 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం - ఎంపిసి విభాగంలో కొప్పుల సుస్మిత 989/1000 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా హర్షిత్ సాయినాథ్ 986, వెల్దుర్తి అమూల్య 983, బైపీసీ విభాగంలో బింగి సాయి పవిత్ర 981, దీక్షిత 975, ఈతాప పూజిత 973, లక్ష్మీ ప్రసన్న 968, నీలం సత్యలక్ష్మి 968, గోపరాజు దీపిక 965, సిఇసి విభాగంలో బింగి ప్రేమ శ్రీ 979/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించగా, పడమటి వైష్ణవి 978, కుసుమ శ్వేత 973, ఇప్ప సీమ 963 ఉత్తమ మార్కులు సాధించారు.ఈ సందర్భంగా అమితేష్ రాయి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో బీర్ల శృతికి స్టేట్13వ ర్యాంకు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఆలేరు నియెూజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య, అనిత ల కూతరు బీర్ల శృతికి ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో 982మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో 13వ ర్యాక్ లో నిలిచింది.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా తన కూతురు బీర్ల శృతికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సరస్వతీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - రాజాపేట

మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల



విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారాని కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ తెలిపారు. కళాశాల చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ముందు వరుసలో నిలిచారు.సెకండ్ ఇయర్ బైపిసి లో సోమసాని సాత్విక 984, ఎంపీసీ లో నర్మెట అమూల్య 978, సిఈసి లో ముక్కెర సుప్రియ 968, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గర్దాస్ సాయి దీపక్ 454, బైపిసి జి.శ్రావణి 411 మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం,కళాశాల చైర్మెన్‌పడాల శ్రీనివాస్, అధ్యాపకులు నగేష్, కరుణాకర్, శ్రీను, అనిల్, లావణ్య,ప్రశాంత్,రవి,పాండు,కృష్ణ, రాజు, పునరాజ్ సింగ్, సందిలా రాజు, శ్రవణ్ కుమార్ రెడ్డి,తదితరులు అభినందించారు.

ఎస్ఐ వెంకటశ్రీనువాస్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకట శ్రీనివాస్‌ను మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన



పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య,బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య ,బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కోటగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఐ వెంకటశ్రీనివాస్‌ను స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వార్డు సభ్యులు ఆకుల రాజు ,గౌండ్ల మఠం రాజశేఖర్ ,యుత అధ్యక్షులు బండపల్లి మహేష్, నాయకులు ఎల్ల కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికీ ఉచితంగా అందించాలని వినతి

రామన్నపేట-నవతెలంగాణ

భారతదేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఉచితంగా అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేంద్ర మహారాజ్, కార్యదర్శి సురేష్ మహారాజ్ కోరారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో డిఎస్పి మండల అధ్యక్షుడు కూరెళ్ల నరసింహ, మండల ప్రచార కమిటీ నాయకులు వెంకటేష్ మహారాజ్, గోపి, గోవర్ధన్, స్వామి, నవీన్, అశోక్, మల్లేష్, మారయ్య, నరేందర్, శ్రీరాములు, మండల నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై నుండి జారిపడి బాలుడి మృతి

నవతెలంగాణ -వలిగొండ రూరల్



ట్రాక్టర్ పై నుండి బాలుడు జారిపడి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం .. తుర్కపల్లి గ్రామానికి చెందిన బద్దం చంద్రశేఖర్ రెడ్డి కుమారులను చంద్రశేఖర్ రెడ్డి తమ్ముడు అయినా బద్దం శ్రీకాంత్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్దకు ట్రాక్టర్ పై వెళుతూ తన అన్న కుమారులైన ప్రజ్వల్ రెడ్డి (9), విజ్వల్ రెడ్డి లను కూర్చొబెట్టుకున్నారు. మార్గమధ్యలో నోముల శంకరయ్య దొడ్డి వద్ద మూలమలుపు ఉండడంతో అతివేగంగా ట్రాక్టర్ నడపడం వల్ల పెద్ద కుమారుడైన ప్రజ్వల్ రెడ్డి ఒక్కసారిగా కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన ప్రజ్వల్ రెడ్డిని వలిగొండలోని భూపాల్ రెడ్డి హాస్పిటల్ కి తరలించగా పరీక్షించిన వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - భువనగిరి



ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. . బి.ప్రణతి 957 , పి.మయూరి 950, కె.గౌతమి 919, డి. తన్వి శ్రీ అక్షర 907 మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడం ఒక్క శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులకే సాధ్యమన్నారు. ప్రిన్సిపాల్ కొలను శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. దీనికి సహకరించిన కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గుండెబోయిన మహేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యాకూబ్ బాబా, వైస్ ప్రిన్సిపాల్ రాము, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు వీరయ్య, పరశురాం, నరేందర్ రెడ్డి ,శేఖర్, రాజు ,బిక్షపతి ,దీపిక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో జేబీఎం విద్యార్థుల విజయదందుభి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు 2023 ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి విజయదుందుభి మోగించారు. ఎంఎల్‌టీ గ్రూపులో పాలెం రమ్యశ్రీ 500 మార్కులకుగాను 477, బచ్చ యామిని 476, ముంత మమత 472, వీరమల్ల









దివ్య 471, ఈటీ గ్రూపులో నకిరేకంటి సాయిభాస్కర్ 500 మార్కులకుగాను 463 మార్కులు సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యు గ్రూపులో గోపనబోయిన నందిని 500 మార్కులకుగాను 439, కొండ మానస 432, రాపోలు హర్షిత 432 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యు గ్రూపులో పల్సం భార్గవి 1000 మార్కులకుగాను 983, గుండెబోయిన మానస 956, బోదుల హారతి 927 మార్కులు సాధించారు. ఎంఎల్‌టీ గ్రూపులో ఎమ్‌డి.సానియా 1000 మార్కులకుగాను 974, సిలివేరు కీర్తన 953, చెరుకు వెన్నెల 939 మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ గంగాపురం జంగయ్య తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మల, అధ్యాపకులు దయాకర్, ఎమ్‌డి.సనాసుల్తానా, గోపాలకృష్ణ, దినేశ్, మాధవి, రంజిత్ పాల్గొన్నారు.

కూలీలంటే ఎందుకింత నిర్లక్ష్యం

- **10 వారాలు గడిచినా కూలీలకు అందని వేతనాలు**
- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం



ఉపాధి హామీలో ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీల పట్ల నిర్లక్ష్యం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పుట్టపాక గ్రామంలో ఉపాధికూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి వారితో మాట్లాడారు.పది వారాలుగా ఎర్రటి ఎండలో పనిచేస్తున్న తమకు కూలీ డబ్బులు చెల్లించడం లేదని కూలీలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.పనిచేసిన వారంలోపు కూలీ డబ్బులు చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీ ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. పని ప్రదేశంలో దగ్గర తాగడానికి మంచినీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్లు, చంటి పిల్లలను ఎత్తుకోవడానికి కూడా పని మనుషులు వంటి సౌకర్యాలను కూడా తగ్గించిందన్నారు. . ఇప్పటికైనా ప్రభుత్వం చట్టంలో ఉన్న ప్రకారం పని ప్రదేశాల్లో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటూజు శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులు పిట్ట రాములు, మండల ఉపాధ్యక్షులు గాజుల అంజయ్య ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ కోఆడ్ నేటర్ సుక్క విమల,కార్మికులు బోయిని ఇందిరమ్మ, పిట్ట ఎల్లమ్మ,ఎర్పుల భారతమ్మ, సుక్క సప్న, బుర్రి అచ్చమ్మ, పిట్ట హరిత, సుక్క యాదమ్మ, సుక్క రజిత,ఎర్పుల మంజుల, సుక్క పుష్ప,తలారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

- **వ్యకాస జిల్లా అధ్యక్షుడు యాదగిరి**

నవతెలంగాణ-మోత్కూర్



ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అనాజిపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలు మండే ఎండలో చెమటోడ్చి పని చేస్తున్నారని, పని ప్రదేశంలో అధికారులు నీడ, మంచి నీరు లాంటి ఎలాంటి సదుపాయాలు కల్పించకపోయినా పని చేస్తున్నారని, ఎక్కువ గంటలు పని చేయించడంతో కూలీలు అనారోగ్యానికి గురై పని ప్రదేశంలో సొమ్మసిల్లి పోతున్నారని తెలిపారు. వారం రోజులకు వేతనాలు చెల్లించాల్సి ఉండగా మూడు నెలలు గడుస్తున్నా వేతనాలు చెల్లించకపోవడం లేదన్నారు. నెలల తరబడి కూలీ డబ్బులు చెల్లించకుంటే కూలీలు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికే ఇలాంటి ఇబ్బందులను సృష్టిస్తున్నాయని ఆరోపించారు. కూలీలకు రోజు కూలి పెంచడంతోపాటు పని దినాలలో పెంచాలని, చేసిన పనికి కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, పూజారి చంద్రకళ, వరికుప్పల మంగ, బుచ్చమ్మ, ముత్తమ్మ , కొల్లు నర్సయ్య, వరికొప్పుల వెంకన్న, కొల్లు మమత, ఎల్లమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి కట్టుదిట్టమైన చర్యలు

- **రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్**

నవతెలంగాణ- భువనగిరి రూరల్



రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీ స్థాయి అధికారులతో కమిషనర్ డీఎస్ చౌహాన్ నేరేడ్ మెట్ లోని కమీషనర్ ఆఫీస్ లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, ప్రజలు ధైర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేర పరిశోధనలో, సాంకేతిక ఆధారాలను , సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని కమిషనర్ గుర్తు చేశారు. నేర దర్యాప్తులో సివిల్ , ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలు, సాంకేతిక విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా సరైన నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యాజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ తమ పోలీస్ స్టేషన్లు , విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందిలో బాగా పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న వారికి రివార్డులు ఇవ్వబడతాయన్నారు. వారి వివరాలు పై అధికారులకు పంపిస్తూ ఉండాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో మంజూరు చేసిన నూతన పోలీస్ స్టేషన్లు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, మల్కాజిగిరి డీసీపీ జానకి , యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపి రాజేష్ చంద్ర , ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ , ఎస్ఓటి డీసీపీ గిరిధర్ , ఎస్ఓటి డీసీపీ మురళీధర్, క్రైమ్ డీసీపీ మధుకర్ స్వామి, రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీ బాల, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడ్మిన్ అదనపు డీసీపీ నర్మద, అదనపు డీసీపీ షమీర్ పాల్గొన్నారు.

మరిన్ని పతకాలు సాధించాలి

భువనగిరి : ఫిబ్రవరి 3 నుంచి5 తేదీ వరకు హైదరాబాదులో జరిగిన ఆలిండియా మాస్టర్ గేమ్స్ లో అథ్లెటిక్స్ లో రెండు బంగారు, రెండు రజత పతకాలు సాధించిన భువనగిరి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్‌ను రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ఐపిఎస్ తన కార్యాలయంలో మంగళవారం అభినందించారు. త్వరలో దక్షిణ కొరియాలో ఈ నెల 12తేది నుండి 20 వ తేదీ వరకు జరుగనున్న ఆసియా పసిఫిక్ మాస్టర్ గేమ్స్ లో అథ్లెటిక్స్ 800 మీటర్లు ,1500 మీటర్ల పరుగులో పాల్గొనడానికి అర్హత సాధించిన అనిల్ కుమార్ ను కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, సిఎఆర్ అదనపు డీసీపీ హనాక్ జయకుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు..

ఇంటర్ ఫలితాల్లో శ్రీ గాయత్రి ప్రభంజనం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఇంటర్మీడియట్ ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ 2023 సంవత్సర ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం చాటారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎన్.శ్రీజ 465, ఎస్.కార్తీక్ 464, ఎమ్‌డి.హనీఫ్ 464, సీహెచ్.ప్రమీల 464, వై.అభినయ్ 464, ఎ.నవ్య 463 మార్కులు సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరంలో పి.రాజశ్రీ 434, ఎస్.బిందు 433, ఎస్.శరణ్య 432 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జి.వాణి 989, కె.స్పందన 986, ఆర్.దీక్షిత 985, బి.శివసాయి 981 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో వై.షణ్ముఖప్రియ 987, ఎస్.అశ్విని 984, ఎస్‌కె.శిమషరీన్ 982, యు.శ్రీవాణి 980 మార్కులు సాధించారు. సీఈసీ ప్రథమ సంవత్సరంలో ఎమ్‌డి.సానియా 436, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో యు.గోమాతి 949 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 400కుపైగా 53 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 900కుపైగా 70 మంది విద్యార్థులు మార్కులు సాధించారని శ్రీ గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కాజీపేట రైల్వే జంక్షన్ నుండి, హైదరాబాద్ వైపు వెళ్తున్న వేగంగా వెళుతున్న రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. జీఆర్పి భువనగిరి ఇన్‌చార్జి సుంకరి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ...నేపాల్ దేశానికి చెందిన శాలి క్రామ్ అధికారి (35) పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలోని ట్రాక్ వద్ద తెల్లవారుజామున సికింద్రాబాద్ వైపు వేగంగా వెళుతున్న రైలు నుండి నుండి జారిపడ్డాడు. కీమెన్ శ్రీశైలం ప్రమాద సంఘటనను చూసి స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించగా, ఆలేర్ స్టేషన్ మాస్టర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుడి వద్ద నేపాల్‌కు చెందిన మొబైల్ ఫోన్ దెబ్బతిన్నది. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌పిఎఫ్ఏఎస్ఐ రామ్మూర్తి నాయక్ , రైల్వే కానిస్టేబుల్ రవి, మురళి తెలిపారు.

కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-తుంగతుర్తి

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వెలుగు కార్యక్రమమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.మంగళవారం మండలపరిధిలోని సూర్యతండా గ్రామపంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ఎంపీటీసీ మద్ది నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ ప్రణవి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ నవిపాషా,పీహెచ్ఎన్ సైదమ్మ, ఏఎన్ఎంలు భారతి, శైలజ, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య,చారి,యాదగిరి, డాటా ఎంట్రీ ఆపరేటర్ సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్‌భారతి, ఆశా కార్యకర్తలు విమల, కమల,బుజ్జి,సరిత, సునీత, కోకిల,రేణుక,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కోసం,ఆయుధాన్ని చేత పట్టిన,అలుపెరుగని దీశాలి భీంరెడ్డి నర్సింహారెడ్డి అని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కరివిరాల, కొత్తగూడెం గ్రామంలో నర్సింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. భీంరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకుసాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గడ్డం ఉప్పలయ్య, మెంతబోయిన సింహాద్రి, నాగరాజు, సాగర్, నర్సింహారెడ్డి అభిమానులు, పాల్గొన్నారు.



ఘనంగా బొడ్రాయి ఊరేగింపు

నవతెలంగాణ-చివ్వెంల

శ్రీ అభయాంజనేయ స్వామి, నాభి శిల(బొడ్రాయి) ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మండలంలోని రాజుతండాలో మంగళవారం బొడ్రాయి ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్రునాయక్, శ్రీనునాయక్, సోమ్లా, లచ్చిరాం,వెంకన్న రవీందర్, శంకర్,తాప్య, సైదా, రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వివిధ వార్డులలో లబ్దిదారులకు మంజూరైన రూ.01,94,500 విలువ గల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ వార్డులలో, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేకశ్రద్ధతో సీఎం రిలీఫ్ పండు చెక్కులు మంజూరయ్యేవిధంగా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అట్లూరి మంజుల,హరిబాబు, కేవీఎన్.రావు,ములకలపల్లి రాంగోపాల్,జక్కుల శంభయ్య, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్,పార్టీ యువజన నాయకుడు సోమగానిప్రదీప్,మీసాలశరత్, శీలం వీరయ్య, ఎం.గురువయ్య, పుప్పుచెంతురివుల నాగయ్య, కోలపూడి దయాకర్,ఎస్‌కె.రహీం, కొరివి వీరయ్య, అంజయ్య, సైదులు, పుల్లయ్య,రామకృష్ణ, ఎస్‌కె. సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విద్యుద్ఘాతంతో యువకుడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని నాగులపాటిఅన్నారం గ్రామానికి చెందిన నాగెల్లి సందీప్(20) ఇంటిలోని మోటార్‌కు వైర్ బిగిస్తూ ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా మృతి చెందిన సమయానికి ఇంటిలో ఎవరూ లేకపోవడంతో సంఘటన జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. సందీప్ మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బోర్డు తిప్పేసిన సహకార పొదుపు సంఘం

- రూ.లక్షల్లో బకాయి ఉన్న సంఘం
- న్యాయం కోసం బాధితులు ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ

పిల్లల భవిష్యత్ కోసం... వ్యక్తిగత అవసరాలను దూరం చేసుకుని రూపాయి రూపాయి కూడాపెట్టుకుని పొదుపు చేసుకున్న మహిళలకు ఓ సహకార పొదుపు సంఘం బోర్డు తిప్పేసి తీవ్ర అన్యాయం చేసింది. పొదుపుల పేరిట అనేక సంఘాలు తెరపైకి రావడం ప్రజల నుండి పెద్దఎత్తున వసూలు చేయడం ఆపై బోర్డు తిప్పడం పరిపాటిగా మారింది.దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. తాజాగా మదర్‌థెరిస్సా మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం బోర్డు తిప్పేయడంతో వందలాదిమంది బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. న్యాయం చేయాలని తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేసుకున్న డబ్బులు ఇప్పించాలని ప్రజాప్రతినిధులు అధికారులు పోలీసులు చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోతుంది.




పొదుపుసంఘం పేరిట వసూలు

మదర్‌థెరిస్సా మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం (పరిమిత)కేశవనగర్‌లో 143 మంది నుంచి పొదుపు రూపంలో సేకరించారు.15 నెల 100 రూపాయలు చొప్పున పొదుపు చేయాలని అవసరం ఉన్నవారికి ఐదు వేల నుంచి లక్ష రూపాయల వరకు రెండు రూపాయల వడ్డీకి రుణం ఇచ్చేవారు.ఒక పక్క పొదుపు మరో పక్క అవసరానికి రుణం అందుతుండడంతో ఏదో మధ్యతరగతి కుటుంబాలు ఈ పొదుపు సంఘంలో పొదుపు చేపట్టారు మిర్యాలగూడ పట్టణంలో 30 సంఘాలను ఏర్పాటు చేశారు.ఒక్కో సంఘంలో 100 నుంచి 150 మంది సభ్యులుగా ఉన్నారు.దీనిబట్టి చూస్తే వేలాదిమంది సభ్యులుగా చేరి పొదుపు చేశారు.30 ఏండ్ల కింద ఏర్పడ్డ ఈ పొదుపు సంఘం వేలాది మంది వద్ద కోట్లాది రూపాయలు పొదుపురూపంలో వసూలు చేసింది.గతేడాది మే నెలలో ఈ పొదుపు సంఘం బోర్డు తిప్పేసింది.

న్యాయం కోసం బాధితుల ఆందోళన

భవిష్యత్ అవసరాల కోసం ఏండ్ల తరబడి పొదుపు చేసుకున్న పేద మధ్యతరగతి కుటుంబాలు న్యాయం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసుల చుట్టూ తిరుగుతున్నారు.గతనెలలో ఈ పొదుపు సంఘం బోర్డు తిప్పడంతో వేలాది మంది బాధితులు రోడ్డున పడ్డారు.ఒక్క కేశవనగర్ సంఘంలోనే 143 మంది సభ్యులు ఉంటే అందులో సగం మందికి పైగా వారికి సుమారు 20 లక్షల మేరకు సంఘం బకాయి పడి ఉంది ఒక్కొక్కరికి 5000 నుంచి మొదలుకొని లక్ష రూపాయల వరకు కూడా సంఘం నుండి పొదుపు డబ్బులు రావాల్సి ఉంది.



మదర్ థెరిస్సా మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం (పరిమిత),కేశవనగర్

(రి.నం. [illegible]/132/2010)

30.06.2022 నాటికి ఆస్తిబాధ్యతల పట్టిక

31.03.2021 నాటికి	బాధ్యతలు	30.06.2022 నాటికి	31.03.2021 నాటికి	ఆస్తులు	30.06.2022 నాటికి
27,54,444	పొదుపులు	26,22,505	19,90,100	సభ్యులకు అప్పులు	19,20,550
14,219	కళ్యాణ పథక డిపాజిట్లు	14,219	1,67,101	[illegible] డిపాజిట్లు	2,53,187
1,28,235	ఆరోగ్య నిధి డిపాజిట్లు	1,28,235	98,571	చేతిలో నిల్వ	98,571
3,27,500	అప్పు విముక్తి హామీ పథక డిపాజిట్లు	2,27,150		[illegible] బ్యాంకులో	
1,02,000	షేర్ డిపాజిట్లు	1,02,000	32,840	పొదుపులు	32,840
1,200	షేర్ నిధి	1,200	21,400	[illegible] డిపాజిట్లు	21,400
1,22,243	లాభ నిధి	1,22,243	1,902	రక్షిత డిపాజిట్లు	1,902
0	మిగులు	1,88,707	1,04,000	అప్పు విముక్తి హామీ పథక డిపాజిట్లు	1,04,000
				[illegible] బ్యాంకులో	
			16,700	పొదుపులు	16,700
			6,67,419	రక్షిత డిపాజిట్లు	6,67,419
			3,43,350	అప్పు విముక్తి హామీ పథక డిపాజిట్లు	3,43,350
			4,800	[illegible] డిపాజిట్లు	4,800
			9,598	ఆదాయంపై వ్యయం మిగులు	0
34,59,841	మొత్తము	34,66,719	34,59,841	మొత్తము	34,66,719

అధ్యక్షులు కార్యదర్శి

కేసులు పెట్టినా ఫలితం శూన్యం

న్యాయం కోసం బాధితులు పోలీసులు ఫిర్యాదు చేసినా.. కేసులు నమోదైనా బాధితులకు న్యాయం జరగలేదు.లక్షల రూపాయలు బాధితులకు పెండింగ్ ఉండడం వల్ల వారికి తిరిగి చెల్లించడంపై సంఘం చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు నిత్యం ఆందోళన జరుగుతున్నారు.కొంతమంది సభ్యులు తీసుకున్న రుణం చెల్లించలేదు.తమ డబ్బులు ఇవ్వాలని బాధితులు గట్టిగా అడిగితే రుణాలు తీసుకున్న వారి వద్ద వసూలు చేసుకోవాలంటూ బదులిస్తున్నారు.ఏడాదికాలంలో తమ డబ్బులు తమకు ఇప్పించాలని బాధితులు తిరుగుతున్నా ఫలితం దక్కడం లేదు.

రూ.50 వేలకు పైగా రావాలి:బాధితురాలు

పొదుపు సంఘంలో 20 సంవత్సరాలుగా పొదుపు చేసుకున్న భవిష్యత్తు అవసరాల కోసం పిల్లల భవిష్యత్తు కోసం అక్కరకు వస్తుందని పొదుపు చేశా. గతంలో సంఘం సభ్యులకు రుణాలు బాగానే ఇచ్చారు. అందరికీ నమ్మకం కలిగిన తర్వాత సంఘంలో సభ్యులు పెద్ద ఎత్తున చేరారు. పొదుపు వేలాది రూపాయలకు చేరుకోవడంతో తిరిగి చెల్లించలేక సంఘం బోర్డు తెప్పించింది. నాకు 50వేలకు పై చిలుకు పొదుపు డబ్బులు రావాల్సింది.

డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలి:బాధితురాలు

నేను 15 ఏండ్లుగా సంఘంలో నాకు సుమారు రూ. 70వేలకు పైచిలుకు డబ్బులు రావాల్సి ఉంది.సంవత్సరికం సంఘం బోర్డు ఎత్తేసింది.మా డబ్బులు మాకు ఇవ్వాలని సంఘం నిర్వాహకులకు అనేకసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదు.పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశారు తప్ప డబ్బులు ఇప్పించలేదు.నా కూతురు పెండ్లి ఖర్చులకోసం పొదుపు చేశా.నా డబ్బులు నాకు ఇప్పించి న్యాయం చేయాలి.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో దళిత, వికలాంగులకు అవమానం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు మీద అంబేద్కర్ విగ్రహావిష్కరణలో దళితులకు వికలాంగులకు అవమానం జరిగిందని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, వికలాంగుల జిల్లా నాయకులు పులికంటి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కుర్మేడు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని, కొంతమంది రాజకీయ నాయకులు అంబేద్కర్ చాటున, అన్ని వర్గాల ప్రజలను విడదీసి పాలించే విధంగా రాజకీయ నాయకులు తయారయ్యారని ఆరోపించారు.తాను బీజేపీ నల్గొండ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా కొనసాగు తున్నప్పటికీ స్టేజి మీదకు పిలవకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట కురుమేటి దాన్‌శ్రీను, మాల మహానాడు మండలాధ్యక్షులు గోరటి మహేష్, వికలాంగుల జిల్లా నాయకులు పులికంటి యాదగిరి తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌తో గుండెపోటు మరణాలు తగ్గించొచ్చు

నవతెలంగాణ-పెద్దవూర

సీపీఆర్‌తో గుండెపోటు మరణాలు తగ్గించొచ్చని మండలవైద్యాధికారి నగేష్ అన్నారు. మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఆర్‌పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.వయస్సుతో నిమిత్తం లేకుండా ఆకస్మిక గుండెపోటు వల్ల అనేకమంది మరణిస్తున్నట్లు వస్తున్న వార్తలు బాధను కలిగిస్తున్నాయన్నారు.ఆకస్మిక గుండెపోటు వల్ల సంభవించే మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్డియో పల్మనరీసెసిటేషన్‌పై వైద్య ఆరోగ్యశాఖతో పాటు సాధారణ జీవన విధానంలో మార్పులు, వాతావరణ మార్పులు, ఆహారపు అలవాట్లు, ప్రకృతి వ్యతిరేకంగా జరుగుతున్న పరిమాణాలు, పని ఒత్తిడి, పనులలో పోటీ తత్వం, మనిషి యొక్క ఆశలు ఎక్కువగా పెంచుకోవడం వల్ల మనసు మీద ఒత్తిడి ఎక్కువవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయకుమారి, తహసీల్దార్ సైదులుగౌడ్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు మాధవరాయనిగూడెంలో మంగళవారం రూ.5 లక్షలవ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు డ్రెయిన్‌పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి ఆ వార్డు కౌన్సిలర్ అమరబోయిన గంగరాజు తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీపరిధిలోని రోడ్లు,డ్రయినేజీ నిర్మాణానికి,అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల గురువయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిమ్మల వెంకటేశ్వర్లు,మోదారు లింగయ్య ,నందిగామ సాంబయ్య,చిన్నవెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎల్.నాగమణి, సీహెచ్.సైదులు, తదితరులు పాల్గొన్నారు



మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-అనంతగిరి

మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఉచిత సలహాలు సూచనలపై ఆన్‌లైన్ టోల్ ఫ్రీనెంబర్ 14416కు కాల్ చేయాలన్నారు.మార్కులు తక్కువ వచ్చాయని బాధపడే విద్యార్థులు 14416కి ఫోన్ చేసి ఉచిత సేవ వినియోగించుకోవాలన్నారు.విద్యార్థులు ధైర్యంగా ఉండాలని మార్కులు తక్కువ వచ్చినంత మాత్రాన అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న,డాక్టర్ రాగమౌనిక, రత్నమేరి, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ మహేష్,మంజుల,రాధా, మహేశ్వరి, గీత,పద్మావతి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన కేసీఆర్

పెద్దవూర :సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రైతులను విస్మరించి ఇతర రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో వుంటున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అదిమళ్ల వెంకటేష్ విమర్శించారు.మంగళవారం మండలకేంద్రంలో నెల 25 రోజుల నుండి ధాన్యం ఎగుమతి చేయక నరకయాతన పడుతున్న రైతులు చేస్తున్న పక్షాన ధర్నాకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పరిపాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు.తమపార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు.

మోటకొండూర్ వాసి ఎలేందర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రానికి చెందిన కంకల ఎలేందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా విద్యాలయంలో రిటైర్డ్ ప్రొఫెసర్ లాలయ్య పర్యవేక్షణలో సమాచారహక్కు చట్టం, దాని అమలు నల్లగొండ జిల్లా అధ్యయనం (రైట్ ఇన్ఫర్మేషన్ ,ఇంప్లిమెంటేషన్ స్టడీ ఆఫ్ నల్గొండ అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేసారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్యులకు కలిగే ఉపయోగాలు, దాని సామర్థ్యాలు, అవరోధాలు, పరిపాలనా విధానాలు,దాని పనితీరు అవగాహనను తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. డాక్టరేట్ సాధించిన ఎలేందర్ ను ఉస్మానియా ప్రొఫెసర్లు, తెలంగాణ వాదులు,గ్రామస్తులు అభినందించారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఈ నెల 13న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని శారాజీపేట గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ సర్పంచులు పిఎసిఎస్ చైర్మన్ ,డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు బండ పద్మ పర్వతాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,యువజన విభాగం మండల అధ్యక్షులు ఐల కృష్ణ, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ ,పాల సెంటర్ డైరెక్టర్ దారా సురేష్, నాయకులు కోటగిరి శ్రీధర్ ,దూసరి గణేష్ ,గడపాక మధు ,గాజుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఇటీవల కురిసిన వర్షాలతో వడగళ్లతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ,జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్ ,మామిడాల సోమయ్య ,మామిడాల బాల మల్లేష్ ,ఎర్రబెల్లి ఐలయ్య ,ధారా భాస్కర్, బూస శ్రీశైలం ,ఇక్కిరి సిద్దులు, మారుజోడు సిద్దేశ్వర్ ,మాలోతి మోతిలాల్ ,ఇక్కిరి శీను, పైసా రాందాస్ ,ఐల యాకయ్య, కోలాసోములు, నేరేడు స్వామి ,ఇక్కిరి బీరయ్య, గడ్డం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు..

రైల్వే గేట్ పనులు పూర్తి చేయాలని కోరుతూ చేపట్టిన బంద్ సంపూర్ణం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలోని రైల్వే గేట్ వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ, ఆలేరు పట్టణంలో బిజెపి చేపట్టిన పట్టణ బంధు సంపూర్ణంగా జరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిజెపి ఆలేరు బంద్ నిర్వహించగ, ఆలేరు పట్టణ ప్రజలు వివిధ వ్యాపార వర్గాలు బంద్ ను సంపూర్ణంగా బంద్ ను పాటించారు. ఉదయం 6 గంటల నుండి బందుకు సంహరించాలని వివిధ కూడాళ్లను బంధు నిర్వాహకులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.. సందర్శించి విన్న వించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు పి. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ శ్రీనివాస్, డి. రాఘవేంద్ర బి. జహంగీర్, పి. మహేష్ కే. రాజు, బి. సుభాష్, జె. సిద్దులు ,కే. రాజు, పి. శ్రీనివాస్, ఎ. రమేష్, మురళి, ఐ సందీప్ , వి. రాము, ఆనంద్, ఎన్. గంగేష్, టి. మల్లయ్య, నందం, పి. హనుమంతు, భాస్కర్, బి. శ్రీను తదితరులు పాలుగొన్నారు.

పంట మార్పిడి విధానం పై అవగాహన

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో రైతు వేదిక ఆవరణంలో ఏర్పాటు చేసిన రైతులకు పంట మార్పిడి విధానం మీద జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఈ ఈ ఐ శైలజ ఆధ్వర్యంలో రైతులకు పంట మార్పిడి విధానంపై అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ డి ఏ వెంకటేశ్వర్లు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు వచ్చే యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యేక పంటలు సాగు చేసి పంట మార్పిడి చేసినట్లయితే అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు గొ లనుకొండ గ్రామాన్ని ఎంచుకో వడం జరిగిందన్నారు. అందుకు 30 మంది రైతులను ఎంపిక చేసి పంట మార్పిడి చేపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష ,సునీత, ఉద్యాన శాఖ అధికారి సైదులు, పశుసంవర్ధక శాఖ అధికారి నవీన్, పట్టు పరిశ్రమ అధికారి వీరకుమార్ ,ఏరువాక సైంటిస్ట్ అనిల్, ఏఈఓ శాలిని ,సర్పంచ్ బైరపాక లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు..

ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించాలి

- మిల్లర్లకు సహకారం అందిస్తా.. రైతులు నష్టపోకుండా చూడండి
- సంబంధిత నియోజకవర్గం లోనే ధాన్యం దిగుమతి జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన అనంతరం వెంటనే మిల్లులకు తరలించాలని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలోని మూడు మండలాలు, నల్లగొండ మండలంలో రోజు 150 లారీలు, తిప్పర్తి మండలం లో 80 లారీలు, కనగల్ మండలంలో 100 లారీల చొప్పున లారీ కాంట్రాక్టర్లు ధాన్యమును సెంటర్ల నుండి మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. మిల్లర్లు మిల్లింగ్ కెపాసిటీ 100 శాతం పూర్తి అయిపోయినా కానీ 150 శాతం వరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆయన సూచించారు. మిల్లర్లకు ఎల్లవేళలా ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని మిల్లర్లు సహకరించి రైతులు నష్టపోకుండా చూడాలని ఆయన కోరారు. ఏ నియోజకవర్గ ధాన్యం అదే నియోజకవర్గంలోని మిల్లులకు దిగుమతి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ మిల్లర్లు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 150 శాతం కెపాసిటీ వరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. 100 శాతం దిగుమతి చేసుకొని రైస్ మిల్లర్లను బ్లాక్లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, తిప్పర్తి పిఏసిఎస్ చైర్మన్ పి. సంపత్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, రైసుమిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పాత్ర అద్భుతం



- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో శ్రీ ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మంగళవారం నాడాయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య , ఎంపీపీ గుత్త ఉమాప్రేమ్చందర్ రెడ్డి, జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,ఎంపీటీసీ గాలయ్య, దేవాలయ కమిటీ సభ్యులు పాలకూర సతీష్ గౌడ్,దాచేపల్లి ఉమాశంకర్,సిహెచ్ బిక్షం,బొడ్డుపల్లి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల బాలికల విజయ బావుటా







నవ తెలంగాణ-నార్కట్ పల్లి

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర మంగళవారం విడుదలైన వార్షిక ఫలితాలలో 100% ఫలితాలు సాధించి విజయదుంబిని మోగించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ టీ రమాదేవి పేర్కొన్నారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ40, బైపీసీ పరీక్షల్లో 40 విద్యార్థులు పరీక్ష రాసి 100% ఫలితాలు సాధించారని పేర్కొన్నారు ఎంపీసీలో కే అక్షయ,989 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు.లక్ష్మీ ప్రసన్న 983 మార్కులు సాధించి రెండవ స్థానంలో కైవసం చేసుకున్నట్లు చెప్పారు.బైపీసీ లో మంజుల 986 మార్కులు , లక్ష్మీ ప్రసన్న 983 మార్కులు సాధించారని చెప్పారు, ఎంపీసీ మొదటి సంవత్సరంలో సాధించారని 38 మంది విద్యార్థులకు37 విద్యార్థులు పాసయ్యాలని, బైపీసీలో 38 మంది విద్యార్థులకు 100 శాతం పాస్ అయ్యారని పేర్కొన్నారు. విద్యార్థినిలు మెరుగైన ఫలితాలు సాధించడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు.

ఏపీవో, ఈసీ ,టీఏలకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం



భువనగిరి రూరల్:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలకు అత్యధికంగా పని దినాలు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఉద్యోగులను ఉద్దేశించి కార్యక్రమం ఆమలులో భాగముగా ఈ క్రింది అంశాలను వారు సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఈ వేసవి కాలంలో అన్ని గ్రామాలలో కూలీలకు పనులు కల్పించాలి. నిర్దేశించిన వేతనం ప్రకారం 272 రూపాయలు వచ్చే విధంగా పనులకు కొలతలు పెట్టి పని చేయించాలి. పనిచేసిన కూలీలకు నిర్దేశిత రోజులలో వేజ్ లిస్ట్ జనరేట్ చేసి పేమెంట్ చేయాలి.కూలీలు పని చేసే సమయంలో పని ప్రదేశం నుండి తప్పక ఎన్ ఎం ఎం ఎస్ ద్వారా హాజరు అప్‌లోడు చేయాలి. పని ప్రదేశాలను జియో ఎంజీఎన్ ఆర్ఈజీఏ ద్వారా జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ. నాగిరెడ్డి , మాట్లాడుతూ ముఖ్యంగా అన్ని గ్రామాలలో కూలీలు చేయదగిన పనులను గుర్తించి పనులు కల్పించాలన్నారు. -మిగిలిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. మిగిలిన బృహత్ పల్లె ప్రకృతి వనాలకు అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాటుటకు సిద్దంగా ఉంచాలన్నారు. ఎండలు పెరుగుతున్న కారణంగా అన్ని నర్సరీలలో షేడ్ నెట్ వేసి రాబోయే హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీడి శ్యామల , అన్ని మండలాల ఏపీవోలు, ఈసీలు , టీఏలు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 97 మందికి గాను 56 మంది ఉత్తీర్ణులైనారు. సెకండ్ ఇయర్ ఫలితాలలో 130 మంది గాను 97 మంది ఉత్తీర్ణులైనారు. ఎంపీసీ గ్రూపులో కూరపాటి సాయి శ్రీజ 988 మార్కులు, నీరాటి రజిని 978 మార్కులు, బైపిసి గ్రూపులో కాముని కృష్ణ శ్రీ 975, మాల్గ హర్షిత 973 మార్కులు, సీఈసీ గ్రూపులో నోముల ధనుష్ 825 మార్కులు, ఎం ఇ సి గ్రూపులో తోటకూరి అఖిల 833 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాములు తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జూనియర్ , అవుట్ సోర్స్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శుల ధర్నాకు మద్దతు తెలిపి, మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని , 15 రోజులు సమ్మె చేస్తున్న పి ఎస్ ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజహర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్ట మల్లారెడ్డి, తాడూరి నరసింహ, గోపి, ఎండి గౌస్ , పంచాయతీ కార్యదర్శులు పద్మా రెడ్డి, చంద్రయ్య యాదవ్, అనిల్ కుమార్, మంజుల, జ్యోతిలు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్ : జూనియర్ పంచాయితీ కార్యదర్శిల న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తుండగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మద్దతు తెలిపారు. . వెంటనే జూనియర్ పంచాయితీ కార్యదర్శులు న్యాయమైన డిమాండ్లనుపరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



విద్యార్థులు, నిరుద్యోగులు అంతా కేసీఆర్ వెంటనే

●రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్

నవతెలంగాణ- నల్గొండ రూరల్

విద్యార్థులు నిరుద్యోగులు అంతా కేసీఆర్ అంటే ఉన్నారని బీఆర్ఎస్‌వి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మర పోయిన నాగార్జున ముదిరాజ్ అన్నారు.స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ఉన్న అండ్‌బిఅతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వేసిన కొలువుల జాతరలో భాగస్వామ్యమై రాష్ట్రంలో వున్న అన్ని స్టడీసర్కిల్స్, గ్రంథాలయాల్లో నిమగ్నమై చదువుతున్నారు. తెలంగాణలో అమరులు కావడానికి కారణమైన పార్టీయే కాంగ్రెస్ పార్టీ అని.. గతంలో 2004 నుంచి 2014వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు ఎవరు గుర్తురాలేదని ప్రశ్నించారు.అప్పుడు ఎందుకు నిరుద్యోగ యువతకు 4వేల రూపాయలు ఇవ్వలేదని, 2లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని సూటిగా ప్రశ్నించారు. ఎన్ని మాయమాటలు, ప్రలోభాలు పెట్టిన నిరుద్యోగ యువత అంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి బంగారు తెలంగాణలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.ప్రియాంక గాంధీ కూడా కుటుంబ పాలన అని, అవినీతి పాలన అని కేసీఆర్ గారిని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నోముల క్రాంతి యాదవ్, పొడిచెడు అరవింద్, చింతల నాగరాజు, సీహెచ్ శివకుమార్, గణేష్, రమేష్, వంశీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

నార్కట్‌పల్లి :ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి క్రీడా పోటీలు.సీఎం కప్ ఈనెల 15 నుండి 17 వ తారీకు వరకు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల గ్రౌండ్ , నార్కట్ పల్లి నందు నిర్వహించనున్నట్లు , మండల క్రీడా కమిటీ చైర్మన్ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ సభ్యుల తో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల వయసు నుండి 36 సంవత్సరాల వయసులో ఉన్నవారికి మండల స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ (100 మీటర్లు పరుగు పందెం , షాట్ పుట్) ఆటలలో పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలలో గెలిచినవారు జిల్లా స్థాయి పోటీలకు అర్హులు అవుతారు. వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడును.కావున ఆసక్తి కలవారు గ్రామపంచాయతీ వారీగా ఏ క్రీడలలో పాల్గొంటున్నారో టీమ్స్ వారీగా పేర్ల లిస్టు మండల పరిషత్ కార్యాలయం నార్కట్ పల్లి నందు, తేదీ 11-5-2023 ఉదయం 11 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు . సర్పంచులు, ఎంపీటీసీలు , ప్రజాప్రతినిధులు తమ తమ గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొనుటకు ప్రోత్సహించి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు . తదుపరి పూర్తి వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.. రామస్వామి, పిడి , జడ్.పి.హెచ్.ఎస్ నార్కట్ పల్లి,8328384255. విజయ భాస్కర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో ఆఫీస్.9966288539 సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ పులి సైదులు గౌడ్ ఎంపీడీవో యాదగిరి గౌడ్ ఎంఈఓ కుకు ట్ల నరసింహ పి ఈ టి లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ కార్మికుడు ఒంటెపాక పెద్ద లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో

పట్టణంలోని ఏడో వార్డు చెందిన ఒంటెపాక లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, ఎండి యూసుఫ్, గాద చంద్రయ్య, రామచంద్రయ్య, తిరుమలమ్మ, వంటేపాక నర్సింహ, పాండు,కొండయ్య, రమేష్,వంటేపాక సతీష్, వంటేపాక నక్షత్, సైదులు,సతీష్ ఉన్నారు.

ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే కల్యాణ లక్ష్మి

●కేసీఆర్‌పేదల కడుపు నింపుతుంటే మోడీ పేదల కడుపు కొడుతున్నాడు

●ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నియోజక వర్గంలోని మాడుగుల పల్లి, కనగల్, తిప్పర్తి, నల్లగొండ, మండలాలకు చెందిన 319 కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఆడబిడ్డ పెండ్లి చేసుకుంటే ఏ ఒక్క రూపాయ సహాయం చేయలేదన్నారు. పేద కుటుంబాలకు కేసీఆర్ కడుపు నింపుతుంటే మోడీ ప్రభుత్వం పేదల కడుపున కొడుతుందని పండిపడ్డారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, సింగల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి దోటి శ్రీనివాస్, ఆలకుంట్ల నాగరత్నం రాజు, కౌన్సిలర్లు, అభిమన్యు శ్రీనివాస్ వట్టిపెల్లి శ్రీనివాస్, నల్లగొండ కనగల్ తిప్పర్తి తాసిల్దారులు ఎం నాగార్జున రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణయ్య, కనగల్ ఎంపీపీ కరీం పాష, మూడు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ సభ్యత్వ నమోదు పెంచాలి : రేగట్టే



నవతెలంగాణ -నల్లగొండ

జిల్లాలోని గ్రంథపాలకులు అందరూ గ్రంథాలయ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి తెలిపారు. నల్లగొండ, మిర్యాలగూడ, కనగల్ గ్రంథాలయాలు సభ్యత్వనమోదులో మంచి ఫలితాలు సాధించాయని అన్నారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో మాట్లాడుతూ సభ్యత్వ నమోదు వలన ప్రజలకు గ్రంథాలయాల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. దానికి అనుగుణంగా గ్రంథాలయాలకు మౌళిక సదుపాయాలపైన ప్రత్యేక దృష్టి సారించమన్నారు. గ్రంథపాలకులు గ్రంథాలయ పరిసరాలు అహ్లాదకర వాతావరణంలో ఉంచినప్పుడే పాఠకులు గ్రంథాలయాలకు వస్తారని అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వెయ్యి సభ్యత్వాలు పూర్తిచేసినందుకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్రెడ్డి, శ్యాంసుందర్రెడ్డి, వెంకటయ్య, వెంకన్న, నగేష్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తా : కొండేటి



నవతెలంగాణ -నకిరేకల్

తన జీవితం ప్రజసేవకే అంకితమని, పేదల మధ్య ఉండి సేవచేయడమే తన లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో అభిమానులు, కార్యకర్తలు మధ్య తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ చేసి స్వీట్లు అభిమానులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే తన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుపుకుంటానన్నారు. నకిరేకల్ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల రాఘవరెడ్డి, యాసకర్నాకర్ రెడ్డి, రాచకొండ లింగయ్య, బొప్పని యాదగిరి, మాజీ సర్పంచ్ లతీఫ్, నాయకులు కందాల వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సైదులు, దస్తగిరి, నాగభూషణం, సతీష్, కదిరే శ్రవణ్, నారాయణ, వి. నర్సింహ, చారి, రమేష్, సాయిబాబా, సీతయ్య, రేవని సత్తయ్య, చంద్రశేఖర్, పి. సైదులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల దోపిడీకి మాయావతి వత్తాసు

నల్గొండ రూరల్:రిజర్వేషన్ల దోపిడీకి మాయావతి వత్తాసు పలకడం సరికాదని వర్గీకరణకు వ్యతిరేకంగా బీఎస్పీకి మాదిగలు దూరంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ అన్నారు. మంగళవారంఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరణ బీ- జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లను అన్ని కులాలకు పంపిణీ చేయాలని కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న బీఎస్పీ చీఫ్ మాయావతి రిజర్వేషన్లను దోచుకునే వర్గాలకు వత్తాసు పలుకుతోందన్నారు.ఈ నెల 7న హైదరాబాద్ లో నిర్వహించిన భరోసా సభలో పాల్గొన్న మాయావతి ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయకుండా మాదిగల హృదయాలను గాయపరిచిందన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ జాతి ఆకాంక్షను మాయావతికి వినిపించి ఆమెను ఒప్పించడంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జీ బొజ్జ దేవయ్య ,మాదిగ మహిళ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ ,కనగల్ మండల కన్వీనర్ దుబ్బ సత్యనారాయణ, టౌన్ కన్వీనర్ కత్తుల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ 2023 కు దరఖాస్తు చేసుకోవాలి

చిట్యాల టౌన్:చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15 ఏండ్ల నుండి 36 ఏండ్ల వయస్సు కలిగిన యువతీ యువకులు సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడోత్సవాలు అథ్లెటిక్స్, పుట్బాల్, కబడ్డీ ,వాలీబాల్, కోకో, మొదలగు క్రీడల యందు పాల్గొన తలచిన వారు ఈ నెల12వ తేదీ లోపు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు తమ పేరును నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మందికి అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నయనవానికుంట తండా కు చెందిన రమావత్ పంతులు నాయక్ వయసు (90) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. చివరి చూపు చూసేటందుకు వచ్చిన బంధువులకు ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి జె పి ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి దాదాపు 300 మందికి తన ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండ బూత్ అధ్యక్షుడు రమావత్ సుమన్ నాయక్, కార్యదర్శి రమవత్ శ్రీను, యూత్ లీడర్ రమేష్, వినోద్ వినాయక్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ లక్ష్మినారాయణకు నివాళి

నవ తెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ లక్ష్మినారాయణ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సిలువేరు విష్ణు మంగళవారం లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందేటట్టు చూస్తానని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, మల్లిరెడ్డి కృష్ణారెడ్డి,మునగాల నాగిరెడ్డి,పెంబల్ల శేఖర్ యాదవ్, కర్నాటి సత్తయ్య గౌడ్,సిరగోని శంకర్,. జలందర్ గౌడ్, సత్తయ్య,రవి,గొరిగా రమేష్,నడిమింటి శ్రీకాంత్ ,గొడ్డటి యాదయ్య,మల్లిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

50శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ స్వరూపరాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 109, ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 436/470 మార్కులు సాధించిన చెరుపల్లి అమూల్య వర్షిని,ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 950/1000 మార్కులు సాధించిన కొమురె లిఖితను ఆమె అభినందించారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంనాయినవాణికుంటతండా గ్రామానికి చెందిన రమావత్ పంతులునాయక్ అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందారు.పంతులు నాయక్ పార్థివదేహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు,జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి,మండల రైతు సమన్వయ సమితిఅధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, యూత్ అధ్యక్షులు మెండే సైదులు, మండల నాయకులు ముని రెడ్డి,సర్పంచులు రామావత్ జానీ వెంకటేశ్వర్లు, రావుల శ్రీనివాస్, శంకర్ నాయక్, బాలవర్ధి రాజు,నడ్డి బాలరాజు, పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో మంగళవారం పెద్దాపురం ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ ఇందిరా ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కీళ్ల నొప్పులు, వాతరోగాలు, చర్మ వ్యాధులు, జీర్ణ కోశ వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు తగు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండిగా అలివేలునర్సింహ, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ బీసీ డైరీ అందరికి ఉపయోగకరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ విద్యుత్ వెనకబడిన తరగతుల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శినల్గొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్ షెడ్యూల్ కులాల నాయకులు మాడుగుల శ్రీనివాస్‌కు డైరీలను బహూకరించారు.షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్గుల శ్రీనివాస్ డైరీలను అన్ని కులాల వారికి అందజేస్తూ మాట్లాడుతూ విద్యుత్తు బీసి డైరీలు ఉపయోగకరంగా ఉందని డైరీలో అందరికి ఉపయోగపడే సమాచారం అన్ని రకాల సమాచారంతో రోజువారి కార్యక్రమాలు నమోదు చేసుకునేందుకు డైరీ దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జాడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్‌నాయక్‌లకు డైరీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబురావు రిటైర్డ్ తహసీల్దార్ నాగయ్య, రిటైర్డ్ ఉద్యోగి ఎడ్విన్,కోడిరెక్క మట్టయ్య,జ్ఞానప్రకాష్, మోహన్, బీసీసంఘం నాయకులు దాసరాజుజయరాజు, కేవీపీఎస్ నాయకులు మల్లయ్య, నల్లగంతులనాగభూషణం, తాళ్లపల్లి వినయ్, బుర్గు వెంకులు, మడుపు సైదులు, చిన్నపంగు గోపయ్య, గుడుపాటి శ్రీరాములు, పెలపంగా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి

భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మాట్లాడారు.భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటింటికి, ప్రతి పౌరుడికి ఉచితంగా పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరిమహారాజ్, నాంపల్లి మండల ప్రచార కమిటీ నాయకులు సుధాకర్‌మహారాజ్, ప్రశాంత్ మహారాజ్ ,సురేష్ మహారాజ్, చిరంజీవి మహారాజ్, నరేందర్ మహారాజ్, మోహన్ మహారాజ్, సందీప్, మల్లయ్య, శివ, కిషోర్ వెంకటయ్య, యాదయ్య, మరియు బీసీ,ఎస్సీ, ఎస్టీ , నాయకుల, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

వరి కొనుగోలుకేంద్రాలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలపరిధిలోని మర్రిగూడ, ఎరగండ్లపల్లి, శివన్నగూడ,కుదభక్షపల్లి,నామాపురం గ్రామాలలో గల వరి కొనుగోలుకేంద్రాలను మంగళవారం మండల ప్రత్యేకాధికారి ఏడీఏ ఎల్లయ్య సందర్శి



చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా కొను గోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయిం చాలన్నారు.రైతులు అధైర్యపడవద్దన్నారు.తడిసిన ప్రతి వరిగింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.వీరివెంట మర్రిగూడ ఇన్‌ఛార్జి తహసీల్దార్ తారకరామన్, ఎంపీడీవో జె.వెంకటేశ్వర్‌రావు, ఏవో స్పందన, సీఈఓ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసీఆర్

- ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆశయాలకు రూపం సీఎం కేసీఆర్ అని దేవరకొండ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు.అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించడం వల్లే



తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని నిర్మించిందన్నారు.దళిత కుటుంబాల్లో సరికొత్త కాంతులు వెలిగాయన్నారు.భవిష్యత్ తరాలకు బాబాసాహెబ్ మహోన్నత్వాన్ని చాటేలా ఏర్పాటు అని గుర్తు చేశారు.రాష్ట్ర సెక్రెటేరియట్‌కు పేరు.. చరిత్రకు సజీవ సాక్ష్యమన్నారు.75 ఏండ్ల స్వాతంత్య్రంలో దళితులకు ఒరిగింది శూన్యమన్నారు.దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ కాశీం,జెడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, అశోక్,అండెకార్ వెంకటేష్, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, అంబేద్కర్ యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-మర్రిగూడ

20 రోజులుగా ప్రభుత్వం తమ డిమాండ్ల నెరవేర్చాలని కోరుతూ మర్రిగూడ మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా మర్రిగూడ మండల పరిధిలోని 11 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు.మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మేటి చందాపురం, నామాపురం, సరంపేట, కొండూరు, రాజపేటతండాకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారని ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయలైన ఘటన మంగళవారం నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 01.30 గంటల సమయం లో పైలాన్ కాలనికి చెందిన బాలప్రశాంత్ (సన్ని) తండ్రి కర్తయ్య మరియు రైట్ బ్యాంక్ కు చెందిన గుంటి ప్రతాప్(30) AP 39ER 5113 ద్విచక్ర వాహనంపై పైలాన్‌కాలనీ నుండి హిల్‌కాలనీకి అతివేగంతో వెళ్తూ హిల్‌కాలనీ లాంచీస్టేషన్ సమీపంలో రోడ్డు ప్రక్కన కంప చెట్లలోకి దూసుకొని వెళ్లి కింద పడిపోగా బైక్ వెనుక కూర్చున్న గుంటి ప్రతాప్ కింద పడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతిచెందారు.బైక్ నడుపుతున్న సన్నీకి తీవ్ర రక్త గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్ కోరారు.మంగళవారం దేవరకొండ మండలం మర్రిచెట్టుతండాలో కంటి వెలుగుకార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వం లక్ష్యమన్నారు.భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్,వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్,సర్పంచుల ఫోరంమండల అధ్యక్షుడు నేనావత్ శ్రీనునాయక్,ఎంపీడీఓశర్మ,ఎంపీటీసీ కొర్రగౌతమి రాంసింగ్, గ్రామశాఖ అధ్యక్షుడు బావోజీ,బొడ్డుపల్లి కృష్ణ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

నవతెలంగాణ-వేములపల్లి

వేసవిలోప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యమని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కోల పాపయ్య అన్నారు.మంగళవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో కోల గోపయ్య- కోటమ్మ జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీటీసీ మేక లలిత రవితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రతలు దృష్ట్యా రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులకు, పాదాచారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోల చంద్రయ్య, మల్లయ్య, వల్లంపట్ల వెంకన్న, దేవాలయ చైర్మెన్ మేకలవెంకన్న, ప్రధానకార్యదర్శి పిట్టలసైదులు, శేషయ్య, నానబాల సత్యం, పేరమాండ్ల నాగయ్య, నిమ్మనగోటి జాను, శ్రీకాంత్, దామెర్ల అంజయ్య, లింగాల వెంకన్న, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు పెద్దన్నగా కేసీఆర్

నవతెలంగాణ-నిడమనూరు

నిరుపేద ఆడపిల్లలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ మారారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం అవరణలో 96 మందికి ఎమ్మెల్యే కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య,మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ,సర్పంచులు కేశ శంకర్ పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్‌లో జిల్లా టాపర్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని

నవతెలంగాణ-నాంపల్లి

మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని వెలగపూరి నిక్షిత తన ప్రతిభను నిరూపించుకుంది.1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభకు కొదవలేదని నిరూపించింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన తండ్రి శంకర్ రావు ప్రోత్సాహం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల సహకారంతో తాను ఈ మార్కులు సాధించినట్లు పేర్కొంది. ఉన్నత చదువులు చదివి కళాశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తన ధ్యేయంగా ఆమె తెలిపారు.ఇంటర్మీడియట్ ఫలితాలలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటి మట్టిలో మాణిక్యాలు అని నిరూపించుకున్నారు.మంగళవారం ప్రకటించిన



ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో కళాశాలకు చెందిన 148 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 135 మంది ఉత్తీర్ణత సాధించి 91.21శాతంఫలితాలు నమోదు చేశారు. ప్రథమ సంవత్సరంలో 119 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 103 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 86.5శాతం ఫలితాలు నమోదు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు తెలిపారు.సెకండియర్‌లో వెలగపూరి నిక్షిత 984, సన్నాయిల శోభ ఎంపీసీలో 968,సన్నాయిల అంజనేయులు సీఈసీలో 929,జినుకల పూజ బైపీసీలో 918,ప్రథమ సంవత్సరంలో దండిగా నాగేశ్వరి ఎంపీసీలో 428/470, కామిశెట్టి శివాని ఎంపీసీలో 390, కన్నెబోయిన శివాని బైపీసీలో 362, గడ్డి మానస బైపీసీలో 354, భారీ శివ సీఈసీలో 311, గాదెపాక ఆనంద్ సీఈసీలో 305 సాధించారన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

నాంపల్లి మండల ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరం అన్ని గ్రూపులలో కలిపి 123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 118 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 113 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 111 మంది విద్యార్థులు సాధించారు.

3వ రోజు కొనసాగిన వీవోఏల సమ్మె

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలకేంద్రంలో ఇందిరాక్రాంతి పథకం గ్రామ సంఘం సహాయకుల సమ్మె మంగళవారం 23వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి వెంటనే వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలోని సంఘబంధాల అధ్యక్షకార్యదర్శులు వీఓఏలకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె.సైదాబేగం, ఎస్‌కె.ఫర్వానా, నాంపల్లి రోజారాణి, గాదెపాక సంతోష, కోరె అలివేలు, వెంకటమ్మ, భవాని, చంద్రకళ యాదమ్మ, జ్యోతి, సుజాత, దీప, శ్రీలత, జానకమ్మ సైదమ్మ, రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ముస్లిం మైనారిటీ నాయకులు.

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు మంగళవారం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ ఇషాక్‌ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్చాలతో సన్మానించారు.ఈ సందర్భంగా నియోజవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మెన్‌కు నియోజకవర్గ ముస్లిం మైనారిటీల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.అందుకు మైనారిటీ కార్పొరేషన్ చైర్మెన్ సానుకూలంగా స్పందించారని, మైనార్టీల సమస్యలను పరిరక్షించే విధంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్‌బషీర్,జిల్లా మైనారిటీ నాయకులు అన్వరుద్దీన్, నిడమానూరు కోఆప్షన్‌సభ్యులు సలీంపాషా, నియోజకవర్గ మైనార్టీ సెల్‌ఉపాధ్యక్షులు షేక్‌సుభాని తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నాగార్జునసాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.మండలంలోని 50 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు,జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ సైదులుగౌడ్, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆడెపు రామలింగయ్య, బోయ నరేందర్‌రెడ్డి, షేక్ బషీర్,మునిరెడ్డి, కొట్టెబాలయ్య, మార్కెట్ డైరెక్టర్లు పొదిళ్ల శ్రీను, రాజేష్‌నాయక్, మండల యూత్ అధ్యక్షుడు మెండే సైదులు, సర్పంచులు శ్రీను, శంకర్, కృష్ణయ్య, బాలవర్ధి రాజు, శంకర్‌నాయక్, రామాంజనేయులు,అంజయ్య పాల్గొన్నారు.



ఉపాధికూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మునగాల

ఉపాధి కూలీలకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.మంగళవారం మునగాలలో ఉపాధికూలీల పని ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు.వేసవికాలం మండే ఎండలో చెమటోడ్చి పనిచేసే కూలీలు మంచి నీటికి కూడా నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేద వ్యవసాయ కార్మికులు చేసిన కష్టానికి సకాలంలో వేతనాలు అందకపోవడం బాధా కరమన్నారు.కూలీల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని విమర్శించారు.చట్ట ప్రకారం వారం రోజులకు వేతనాలు చెల్లించాలని ఉన్నా మూడు నెలలు గడుస్తున్నా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం ఏంటని ప్ర శ్నించారు. ఉపాధిహామీ చట్టంలో మంచినీరు,టెంట్లు,పార,గడ్డపార వంటి సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎండాకాలంలోఎక్కువ గంటలు పని చేయించడంతో కూలీలు అనారోగ్యం బారిన పడుతున్నా రన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెరవెంకన్న, గడ్డవెంకన్న, ఉపాధిమేట్లు, కూలీలు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రంలో మంగళవారం కురిసిన అకాల వర్షంతో వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు కన్నీరు మున్నీర వుతున్నారు.ప్రభుత్వం తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

తమ డిమాండ్లను నెరవేర్చాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

మండ కేంద్రంలో వీవోఏ లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య మంగళవారం సందర్శించి మాట్లాడారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారికి వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 23 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివో ఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ మా సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి, కేటీఆర్ , ఎర్రబెల్లి దయాకర్‌రావు మాకు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు మమ్ముల్ని పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని ముఖ్యమంత్రి గ కోరుతు న్నామని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మా వివో వీలమందరము ఎంతటి పోరాటానికైనా సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాతనబోయిన పద్మ, పాలితి శంకర్ నాయక్, తరి మంజుల,చెన్ను రజిత, రాజేశ్వరి, సుహాసిని ,బికోజి, సత్యానారాయణ, భాగ్య, మౌనిక, సరోజ ఉన్నారు.

ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల తెలిపారు.కాగా ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగం నుండి సిద్ధుచారి 923, బైపీసీ విభాగంలో నుండి రచన 949 మార్కులు, జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగం నుండి ఇందుప్రసన్న 438, బైపీసీ నుండి మౌనిక 305 సాధించారన్నారు.

పరామర్శ

చివ్వెంల : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన మోర్చా చివ్వెంల మండల అధ్యక్షులు ధరావత్ రవినాయక్‌ను బీజేపీ నాయకులు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బిట్టునాగరాజు, బీజేపీ జిల్లా నాయకులు రామావత్ మంగ్తనాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాచకొండ రామకృష్ణ,గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ధరావత్ రవినాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోత్ చిట్టిబాబు బానోత్‌మస్తాన్,గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మండలం జూనియర్ కళాశాలల ప్రభంజనం

నవతెలంగాణ-తిరుమలగిరి

మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ మొదటి,ద్వితీయ సంవత్సర పరీక్షల్లో తెలం గాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అనంతారం మరియు వివిధ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపించారు.మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు వేముల హేమలత ఎంపీసీలో931/1000, కోల పూజ బైపీసీలో 919/1000, కన్నెబోయిన ఉమ ఎంఈసీలో 733/1000 ఊడుగు ప్రవళిక సీఈసీలో 783/1000, అలాగే మొదటి సంవత్సరం చల్లకళ్యాణి ఎంపీసీలో 452/470, సున్నపోజు నిహారిక సీఈసీలో 363/500, మల్లెపాక సాయి శ్రీ బైపిసి 313/440 మార్కులు వచ్చాయి.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా శ్రీ రాఘవేంద్ర జనరల్ ,వొకేషనల్ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో గుగులోతు స్వాతి బైపీసీలో 902/1000, వొకేషనల్ విభాగంలో అంబటి లోకేశ్వరి 897/1000, మొదటి సంవత్సరంలో పాలబిందెల అఖిల ఎంపీసీలో 302, వొకేషనల్ విభాగంలో అంబటి శ్రీజ ఎం పీహెచ్‌డబ్ల్యూలో 456, ఎంఎల్‌టీ గ్రూపులో దాసరి స్వాతి 472 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ నెల్లుట్లరాజు, వైస్ ప్రిన్సిపాల్ సంకపాక ప్రభాకర్ అధ్యాపకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఉషశ్రీ వొకేషనల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్ నందు విద్యార్థిని గుగ్గిళ్ళ మౌనిక 964/1000, మొదటి సంవత్సరం విద్యార్థిని పి. భాగ్యశ్రీ 461/500 మార్కులు సాధించారు విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ పాలబిందెల శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో సెకండియర్ విద్యార్థి ఎంపీసీ గ్రూప్‌లో ధరావత్ రామకృష్ణ 916, మొదటి సంవత్సరం విద్యార్థి దారం సాత్విక్ 320మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.పలువురు కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ హయగ్రీవమూర్తి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోడెపు సురేందర్, పోతరాజు సైదులు, చిలుకూరి వేమన తదితరులు పాల్గొన్నారు.





దళితబంధులో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్నమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మున్సిపాలిటీ ఆఫీసు ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా దళితబంధు పథకంలో అవినీతిపై నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సాధనలో సకలజనుల లో సగభాగమైన దళితులు కొట్లాడి సాధిస్తే ఈ తెలంగాణలో ఉండబడే దళితులను ఆదుకుంటామని దళితబంధు పథకాన్ని పెట్టి దాంట్లోనే ఎమ్మెల్యేలు అవినీతి చేస్తున్నారని స్వయానా ముఖ్యమంత్రే ప్రకటించి నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం దౌర్భాగ్యమన్నారు.ఒక్కొక్కరి నుండి రూ.2లక్షల నుండి రూ.3 లక్షల వరకు లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను కేసీఆర్ బహిర్గతం చేయడంతో వెంటనే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ,నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, మహాజన మహిళా సమైక్య సూర్యాపేట టౌన్ అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి, నాయకులు దైదా వెంకన్న మాదిగ, తాటిపాముల నవీన్ మాదిగ, చింతా వినయ్‌బాబు మాదిగ, మిరియాల చిన్నిమాదిగ,కంకణాల శ్రీనివాస్, ఉప్పల నాగార్జునమాదిగ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి సీఎం కప్-2023 ఆట పోటీలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండలస్థాయి సీఎం కప్-2023 ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ గూడెం శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్-2023కు సంబంధించి ప్రభుత్వ,ప్రయివేట్ వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం 2023 పాటల పోటీలను స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ హుజూర్‌నగర్ పాఠశాలలో ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించబడుతున్నాయన్నారు.ఈ పోటీలలో 15 నుండి 36 ఏండ్ల యువతీ యువకులు పాల్గొనడానికి అర్హులన్నారు.కబడ్డీ,ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో ఆటలపోటీలు పురుషులు, మహిళలకు నిర్వహించబడతాయన్నారు.మండలపరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, గ్రామాల్లోని యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శాంతకుమారి,డిటీ సుధారాణి, సూపరింటెండెంట్ నర్సిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్, బ్రహ్మం, శ్రీధర్‌రెడ్డి, రవీందర్, విజయ, సీఆర్పీ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం మైనార్టీ సభ్యులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ టౌన్ ఎస్ఐగా పి.సురేష్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పైలాన్ కాలనికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు ముజీబ్ ఆధ్వర్యంలో మైనార్టీ సభ్యులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రోషన్,మతీన్, ముకీమ్,నమీర్, ఇమామ్,ఇమ్రాన్,అజీస్,యాకుబ్ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

నవతెలంగాణ-నిడమనూరు

ప్రమాద వశాత్తూ లారీ ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలైన ఘటన మంగళవారం మండలపరిధిలోని వేంపాడ్ శివారు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హాలియా నుండి మిర్యాలగూడ వైపు వెళుతున్న ఆటో నెంబరు ఏపీ 07 టీడీ 5475 గల వాహనాన్ని బొగ్గులోడుతో వస్తున్న లారీ నెంబరు టీఎస్ 05 యుఏ6388 వెనుకనుంచి ఢీకొనడంతో ఏపీకి చెందిన ఆటో ప్రయాణికులు కుంభ మల్లమ్మ, శివ పార్వతి, గోపి మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన దుర్గయ్య, శంకర్, ఊట్కూరు గ్రామానికి చెందిన వెంకటమ్మ, త్రిపురారం మండలం దుగ్గేపల్లికి చెందిన చెందిన ధనలక్ష్మి గాయపడ్డారు వెంటనే 108 అంబులెన్స్‌లో గాయపడిన వారిని మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడ్డ శివపార్వతి, ధనలక్ష్మి, మంగమ్మలను మెరుగైన చికిత్స కోసం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిసింది.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శోభన్‌బాబు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం


నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని గుమ్మడవల్లి, దేవరోనితండా గ్రామాలలో మన ఊరు- మన ప్రభుత్వం- మన పథకాలు అనే కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ దేశంలోని అన్ని రాష్ట్రాలలో గెలిచి అధికారంలోకి వచ్చి ఢిల్లీ ఎర్రకోట పైన జెండా ఎగురవేయడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ ,మారం రవీందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కె.లింగారెడ్డి,జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దస్రునాయక్, సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్,బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఆర్.రాంబాబు నాయక్, సర్పంచ్, ఆర్.భీమ్‌సింగ్‌నాయక్ ,ఆర్.రాములునాయక్,ఆర్.తులసిరామ్‌నాయక్,గ్రామశాఖఅధ్యక్షులు ఇస్లావత్ గోవింద్‌నాయక్, వంగ లాలయ్య పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని బీఆర్ఎస్ కౌన్సిలర్లు బహిష్కరించారు. తదనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషరెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలకు మేం మద్దతు ఇవ్వలేమన్నారు.వార్డులలో పేర్కొన్న సమస్యలపై ఎలాంటి సమీక్ష నిర్వహించకుండా ఏకపక్ష నిర్ణయాలతో వారికిష్టమొచ్చిన వారికి (వారికి ఆర్థికంగా ప్రయోజనం ఉన్నా) ప్రియుబుల్స్‌ను రెడీ చేసి ఎజెండా అంశంలో పొందుపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులకు సహకరించని చైర్‌పర్సన్, కమిషనర్‌పై అసహనం వ్యక్తం చేసి సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు.ఇప్పటికే చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టినా తీరుమారలేదన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,రమేష్ జి,నిమ్మల ఇందిరా,మంగతా నాయక్,శ్వేతా రెడ్డి,నాగ శిరీష,నాగరాణి పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

వీఓఏల సమ్మె 23 రోజుల చేరిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవటానికి నిరసిస్తూ మంగళవారం చిట్యాల మండలంలోని ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి తమ సమస్యలను పోస్టుకార్డు ద్వారా తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటేఅన్ని ఆర్డీవో కార్యాలయం ముందు రెండు రోజులు ధర్నా కార్యక్రమం చేపడతామని అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏదుళ్ళ లక్ష్మి, గుడిసె సువర్ణ ,రాచకొండ వెంకన్న, పాక సత్యనారాయణ,గుడిసె పద్మ,అద్దెల ఉమా, విజయలక్ష్మి,ఉయ్యాల శోభ, వనజా కుమారి తోపాటు ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం జిల్లాలోని అర్హత గల కళాశాలలు ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని హార్డ్ కాపీని కార్యాలయంలో అందజేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి సల్మా భాను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెసిడెన్షియల్ వసతి కలిగి, ఉన్నత విద్యా బోధనలు, పోటీపరీక్షల్లో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత శాతం కలిగి ఉన్న కళాశాలలు సంబంధిత ఈపాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన కళాశాలలకు కార్పొరేట్ కళాశాలల పథకం కింద ప్రవేశం పొందిన విద్యార్థులకు సంబంధించి కళాశాలలకు ప్రభుత్వం నిర్ణయించిన 35 వేల రూపాయలు, దానితోపాటు ప్యాకెట్ మనీ కింద 3000 రూపాయలను చెల్లించబడుతుందని తెలిపారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం

భువనగిరి : సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక ఎస్వీ హోటల్లో జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి నరసింహారావు , రాష్ట్ర పరిశీలకులు వెంకట రెడ్డి,,మోహన్ రెడ్డి వచ్చారు. కమిటీలు ఇంతవరకు వేయని మండలాలలో కమిటీలను వేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్టు రమణయ్య, కోశాధికారి దర్గా నర్సింగరావు, సాధినేని దశరథ, బిక్షపతి రెడ్డి, కరిపె నరసింగరావు, మల్లయ్య, అల్లా దామోదర్, విష్ణుమూర్తి, మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

అణచివేత ధోరణి తగదు

నవతెలంగాణ-మోత్కూర్

జూనియర్ పంచాయితీ కార్యదర్శులపై ప్రభుత్వ అణచివేత ధోరణి తగదని, ప్రభుత్వం వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ(ఎం) మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వం వారికి నిర్దేశించిన పనులు చేస్తున్నారని, గ్రామపంచాయతీల అభివృద్ధి పథంలో నడవడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, గ్రామాలకు అవార్డులు రావడంలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ప్రభుత్వం వారిని విధుల్లోకి తీసుకునే సమయంలో నోటిఫికేషన్ ప్రకారం మూడేళ్ల ప్రొబేషన్ కాలం ముగిసినందున వెంటనే పర్మనెంట్ చేయాల్సి ఉండగా ప్రభుత్వం మరో ఏడాది వారి ప్రొబేషన్ కాలాన్ని పెంచుతూ ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు వెండి యాదగిరి, చంద్రయ్యసోమరాజు ఉన్నారు.

కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక 25వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, మెప్మా పీడీ రమేష్నాయక్,టీఎంసీ శ్వేత, బీఆర్ఎస్ కార్యకర్తలు,వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, కంటి వెలుగుటీం పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో నర్సయ్య,హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

హైదరాబాద్ , నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నెల 18 న జరిగే రాష్ట్ర స్థాయి ఓ.బి.సి మోర్చా ఆత్మీయ సమ్మేళనం సన్నహక సమావేశంలోభువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్ తో కలిసి, బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ , మాజీ ఎమ్మెల్యేలు నందీశ్వర్ గౌడ్, మొలుగూరి బిక్షపతి , రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, జి.ఆనంద్, నందనం దివాకర్ పాల్గొన్నారు.

సైదయ్య స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్పహాడ్



అమరజీవి శౌర్యాల సైదయ్య స్ఫూర్తితో మతోన్మాదంపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మంగళవారం జరిగిన శౌర్యాల సైదయ్య 32వ వర్ధంతినుద్దేశించి ఆయన మాట్లాడారు.సీపీఐ(ఎం) నాగులపాటిఅన్నారం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించిన యోధుడు సైదయ్య అన్నారు.గ్రామంలో పార్టీ బలోపేతం కోసం అరాచకవాదుల ఆగడాలను ఎదిరించి పోరాడిన ధైర్యవంతుడని కొనియాడారు.ప్రజల మన్ననలు పొందుతున్న సైదయ్య ఎదుగుదలను చూసి ఓర్వలేని దుండగులు 1992 మే 9న దారి కాచి వెంటాడి అతికిరాతకంగా చంపారన్నారు.వ్యక్తులను హత మారిస్తే ఎర్రజెండా అంతమవుతది అనుకోవడం అవివేకమన్నారు.ధైర్యసాహసాలతో సైదయ్య చూపిన మార్గంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమించాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుల మత ప్రాంతీయ భేదాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి రాజ్యాంగ విలువలను భ్రష్టు పట్టిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అమరుడు సైదయ్య స్ఫూర్తితో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి అయితబోయిన సత్యం, శౌర్యాల జానయ్యచారి గ్రామపంచాయితీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీను, మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, ముదిగొండ వీరస్వామి, పట్టేటి భిక్షం, నకిరేకంటి నర్సయ్య, గన్నె నాగరాజు, ప్రసాద్, సతీష్, సైదులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

సీపీఐ జిల్లా సమితి సభ్యులు రాజు రామలింగయ్య

నవతెలంగాణ- చండూర్

ఆకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండ ప్రభుత్వం కొనుగోలు చేయాలని సి పి ఐ జిల్లా సమితి సభ్యులు నల్పరాజు రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని మాధగోని నరసింహ భవనంలో జరిగిన సిపిఐ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మార్కెట్కు వచ్చిన వరి ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులనుఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం వరి ధాన్యాన్ని భేషరతుగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సి పి ఐ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, గంటా రమేష్, బండమీది వెంకన్న సి హెచ్ ఉషయ్యలి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-పెన్పహాడ్

మండలంలోని మహ్మదాపురం, ధర్మాపురం గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను మంగళవారం తహసీల్దార్ శేషగిరిరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిస్తున్నామని, రైతులు అధైర్యపడొద్దన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, ఏపీఎం అజయ్నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య, కొనుగోలు కేంద్రనిర్వాహకులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ ప్రథమస్థానం సాధించిన సుగుణ కళాశాల

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో సుగుణ కళాశాల విద్యార్థులు కోదాడ టౌన్ ఫస్ట్ స్టేట్ సెకండ్తో సత్తా చాటారని ఆ కళాశాల యాజమాన్యం మంగళవారం తెలిపింది.ఎంపీసీ గ్రూప్ నుండి బి.తేజశ్రీ 467/470 మార్కులతో టౌన్ఫస్ట్ స్టేట్ సెకండ్తో సాధించి సత్తా చాటారని పేర్కొంది.అదేవిధంగా పి.త్రివేణి 466/470, పి.సాయిశ్రీ 465 /470, ఇంటర్ సెకండియర్ ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నుండి ఐ.విజయశ్రీ 992/1000 మార్కులతో కోదాడ టౌన్ ఫస్ట్, షేక్ రేష్మబి 988/1000, వి.అక్షయ 988,బైపీసీ విభాగం నుండి ఎస్.నిర్మల 982 మార్కులుసాధించిందని పేర్కొన్నారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది.

ఆరోగ్యం మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అనంతగిరి

ఆరోగ్యం మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు.మంగళవారం త్రిపురవరం ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా సదస్సులో మాట్లాడారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు చక్కని వరమని మహిళలందరూ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు.మహిళలకు 57 రకాల పరీక్షలు చేసేందుకు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎల్లవేళల అందుబాటులో ఉంటుందన్నారు.ఆరోగ్య కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు గ్రామాలలోని మహిళలకు ఈ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్వైజర్ విజయ్కుమార్, పీహెచ్ఎన్ కళావతి, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

మారోజు వీరన్న పాట షూటింగ్

నవతెలంగాణ-తుంగతుర్తి

బహుజన విప్లవవీరుడు, కుల వర్గ జమిలి పోరాటాల నిర్మాత మారోజు వీరన్న ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ తెలంగాణ ఉద్యమగాయకులు మద్దెల సందీప్కుమార్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కరివిరాల, కొత్తగూడెం గ్రామాల్లో మారోజు వీరన్న పాట షూటింగ్నుద్దేశించి మాట్లాడారు.ఈ మేరకు భౌగోళిక తెలంగాణ కాదు, ప్రజాస్వామిక తెలంగాణ కావాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని వీరన్న పోరాటం చేశారన్నారు.నేడు వీరన్న భౌతికంగా దూరమైనా వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని నినదించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సినీ గాయకురాలు మధుప్రియ, తెలంగాణ ఉద్యమ జానపద కవి, గాయకులు బుర్ర సతీష్గౌడ్, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపక సభ్యులు నాగరాజు, తెలంగాణ ఉద్యమ జానపద గాయని రేలారేగంగ, తెలంగాణ ఉద్యమ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్గౌడ్, డీఓపీ కన్నీ, సర్పంచ్ నకిరేకంటి విజయ్, నాగరాజు,మెంతబోయిన సింహాద్రి, ఉద్యమ నాయకులు వీరన్న, శ్రీనివాస్, ఉపేందర్, నటీనటీలు పాల్గొన్నారు.

డ్రయినేజీ నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్పరిధిలోని 8వవార్డ్ అనంతారంలో పాతడ్రయినేజీలోని చెత్తను తొలగిస్తుండడాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండుశ్రీను,వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయ రాములు,శానిటరీఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్రావు మేడలక్ష్మీ పెండ్లి రోజు సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మొండ్రాయి తిరుమలగిరి ఆధ్వర్యంలో సాయంత్రం స్థానికంగా ఉన్న బస్టాండ్లో మెగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దాత లయన్ పద్మా రెడ్డి తో పాటు ఈలైన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం, రామచంద్రన్గౌడ్ కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్, ఈ వెంకటేశ్వర్లు, డీసీ కందుకూరి కృష్ణమాచారి, కాకి వెంకటరెడ్డి,లయన్ సోమేష్, మంద పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీంరెడ్డి నర్సింహారెడ్డి 15వ వర్థంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, భూమికోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, పోరాడిన భీంరెడ్డి నర్సింహారెడ్డి 15వ వర్ధంతిని తిరుమలగిరి ఎక్స్రోడ్డులో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు, అదేవిధంగా ప్రగతినగర్ వద్దనున్న ఎస్ఆర్ఎస్పీ కాలువ దగ్గర భీంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఎస్ కూతురు రాజేశ్వరిదేవి, తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు బీఎస్ అభిమానులు తాటికొండ సీతయ్య, ఎల్గాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, దాచేపల్లి వెంకన్న, ఫత్తేపురం యాదగిరి, కొండల్ పోరెళ్ళ లక్ష్మయ్య, మల్లయ్య, సోమిరెడ్డి, మెల్కాపురి శ్రీకాంత్గౌడ్, కొత్తగట్టుయాదగిరి, కొత్తగట్టు బుచ్చిబాబు,పోరెల్ల వెంకన్న, ఆకారపు సైదులు, కడెం మల్లయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు మండల, జిల్లా స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చీఫ్ మినిస్టర్ కప్ ఈ నెల 15 నుండి 3 వరకు మండల,జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంతకేశవ్తో కలిసి నిర్వహించారు.చీఫ్ మినిస్టర్ కప్కు సంబంధించి మార్గదర్శకాలను కలెక్టర్ విడుదల చేస్తూ మండల స్థాయిలో జిల్లాస్థాయిలో వీటిని అద్భుతంగా నిర్వహించాలని జిల్లాస్థాయి అధికారులను, మండలస్థాయి అధికారులను ప్రజాప్రతినిధుల సమన్వయం చేసుకొని జరపాలని తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో ఈ నెల 15 నుండి 17 వరకు మండల కేంద్రంలలో 15-36 ఏండ్లు గల యువతీ యువకులకు కింది అంశాల్లో ప్రతి గ్రామం నుండి విచ్చేసిన క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించాలని తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్,కబడ్డీ,ఖో-ఖో,ఫుట్బాల్ కేవలం పురుషులకు మాత్రమే,మండల స్థాయిలో విజేతలైన టీమ్లకు జిల్లా స్థాయిలో తేదీ 22 నుంచి 24 వరకు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలైన టీంలను అన్ని అంశాలలోని క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే 28 నుండి 31 వరకు నిర్వహించే క్రీడలకు పంపుతామన్నారు.